

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం బృందాలు

- చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు తనిఖీలు, వెబ్ క్యాస్టింగ్, జీపీఎస్ స్ట్రీమింగ్‌ల ఏర్పాటు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

▸ వివరాలు లోపల పేజీల్లో...



సింథటిక్ ఫింగర్ ప్రింట్స్ తయారీ

- జీహెచ్ఎంసీ కార్మికులు విధులకు రాకున్నా హాజరైనట్టు నమోదు
- సర్కిల్ 14 శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ అరెస్టు



15లో...

సస్పెన్స్‌కు తెర!

- 45 మందితో కాంగ్రెస్ రెండో జాబితా విడుదల
- గ్రేటర్‌లోని ఆరింటిలో అయిదు స్థానాలకు అభ్యర్థులు ఖరారు
- పెండింగ్‌లో చార్మినార్ అసెంబ్లీ సీటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పదమూడు రోజుల సస్పెన్స్‌కు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ తెర దించింది. కీలకమైన స్థానాల్లో అభ్యర్థుల ప్రకటించడంతో ఆశావహులు అంతా ఊపిరి పిల్చుకున్నారు. శుక్రవారం సాయంత్రం 45 మందితో కూడిన రెండో జాబితాను ఆ పార్టీ విడుదల చేసింది. 5వ తేదీన దాదాపు 55 మందితో తొలి జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం 119 సీట్లకుగాను ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య వందకు చేరినట్టయ్యింది. వీటిలో హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలు కలిపి 20 అసెంబ్లీ స్థానాలు న్నాయి. అందులో 19 నియోజకవర్గాలకు అభ్యర్థులు ఒకే అయ్యారు. నగరంలోని చార్మినార్ సీటుతో పాటు మరో 18 స్థానాలను ప్రకటించాల్సి ఉంది



▸ మిగతా 16లో...



తలసాని శ్రీనివాస్‌ను గెలిపిస్తాం

15లో...

అమీర్‌పేట్ సిక్కు సమాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ప ణంగా పెట్టి ఎదురొడ్డి పోరాడే సైనికులలో అత్యధికులు సిక్కు లేనని మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అమీర్ పేట లోని ఆదిత్య హొటల్ లో అమీర్ పేట సి క్కు సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా మిలన్ (ఆత్మీయ సమావేశం) లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సిక్కు సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కే తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి

- ఒక్కో అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలు
- రేట్లు నిర్ణయించిన కేంద్ర ఎన్నికల సంఘం
- వ్యయం వివరాలను రెండు రోజులకోసారి చెప్పాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సంబంధిత అధికారులు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ విషయంలో అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచించిన డబ్బు కంటే ఎక్కువ ఖర్చు చేస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి రోజూ ఉదయం టిఫిన్ మొదలు ప్రచారం, తదితర కార్యక్రమాలు ముగిసే సమయం వరకు ఎన్నికల సంఘం రేట్లను నిర్ణయించింది. ఈ రేట్ల ప్రకారమే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జిల్లా అధికారులకు సహకరించాల్సి ఉంటుంది. ఒక్కో పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి ఖర్చు ఎన్నికల్లో రూ.40 లక్షలకు మించొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు రోజు వారీగా చేసే ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం పక్కా ప్రణాళిక రూపొందించింది. జిల్లా వ్యాప్తంగా ఆయా పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలకు మించి వ్యయం చేయరాదని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి.

అభ్యర్థుల ఖర్చు సేకరణకు అధికారులు..

జిల్లాలో ఎమ్మెల్యే అభ్యర్థుల రోజు వారీ ఖర్చు వివరాల సేకరణకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లా ట్రెజరీ అధికారి యాదగిరి,



జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. వీరు ప్రతిరోజూ ఆయా పార్టీలకు సంబంధించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సేకరిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు చేసే ప్రతి పనికీ అయ్యే ధరల వివరాలను ఎన్నికల కమిషన్

▸ మిగతా 15లో...

'స్వీప్'పై అవగాహన

- ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా అవగాహనా కార్యక్రమాలు
- ట్యాక్స్ పేయర్స్‌కు ఎస్ఎంఎస్‌ల ద్వారా సందేశాలు
- 31,367 మంది విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ





నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల దష్ట్యా మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలపై పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు గురించి తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా థర్డ్ జెండర్స్‌తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీ, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీలో వారికి కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఓటు వేయడం, ఓటు ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల్లోని జవహర్‌నగర్, కాప్రా సర్కిల్ పరిధిలో వికలాంగులకు ఓటు హక్కు వినియోగం, వారికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. జిల్లాలోని ఆయా మెడికల్,

▸ మిగతా 2లో...

- ▸ తోటకూర వజ్రేష్ యాదవ్
- ▸ మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు తీసుకొని బీఫాంలు అమ్ముకున్నారు
- ▸ తడి బట్టలతో ఆలయంలో ప్రమాణం చేయడానికి నేను రెడీ.. నువ్వు సిద్ధమా : ▸ మంత్రి మల్లారెడ్డికి సవాల్

నేను లోకల్..మంత్రి మల్లారెడ్డి నాన్ లోకల్

15లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

బిఆర్ఎస్ పార్టీకే ముస్లిం మైనార్టీల మద్దతు ఉంటుంది

బిలాల్ మసీద్ ముస్లిం మత పెద్దలు



నవతెలంగాణ - ముషీరాబాద్

బిఆర్ఎస్ పార్టీకే ముస్లిం మైనార్టీల మద్దతు ఉంటుందని బిలాల్ మసీద్ ముస్లిం మత పెద్దలు అన్నారు. నియోజకవర్గంలోని బోలాక్ పూర్ డివిజన్ లోని బిలాల్ మసీద్ మత పెద్దలను ఎమ్మెల్యే ముఠా గోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరగా బిలాల్ మసీద్ మతపెద్దలు తమ పూర్తి మద్దతు బి ఆర్ ఎస్ కే ఉంటుందని ముషీరాబాద్ లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వై శ్రీనివాస్, ముస్లిం నాయకులు షర్ఫుద్దీన్, రహమద్ అలీ రహీం జిలాద్ మద్దాదీ, షబీల్, హాజీ పాషా, మైనార్టీ సెల్ నాయకులు మగ్ధాల్, తదితరులు పాల్గొన్నారు

ఓట్లను బీఆర్ఎస్ పార్టీ కొనుక్కుంటుంది

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ముషీరాబాద్

ఓట్లను బేరమాడి మరీ బీఆర్ఎస్ పార్టీ కొనుక్కుంటుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కవాడిగుడలో చేపట్టిన ఇంటింటికి ఆరు గ్యారెంటీల ప్రచారంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క అంజన్ కుమార్ యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు డబ్బులతో మభ్యపెట్టి పార్టీలోకి తీసుకోవడం జరుగు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో, సెక్రటేరియట్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి కోట్లకు కోట్లు దండుకుంటున్నారన్నారు. మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లను ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.నేడు బీఆర్ఎస్ పార్టీ మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చింది లేదని ఎద్దేవా చేశారు. అంజన్ కుమార్ యాదవ్ ఎంపీగా ఉన్నప్పుడు చేసిన



అభి వృద్ధి కనిపిస్తుందని స్థానిక ఎమ్మెల్యే చేసిందేమీ లేదని అన్నారు. ప్రజలు అంజన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, టిల్లు యాదవ్ డివిజన్ అధ్యక్షుడు భాస్కర్, అంజి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అన్ని పార్టీలు బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించాలి

బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్



అన్ని రాజకీయ పార్టీలు బీసీ ముఖ్య మం త్రిని ప్రకటించాలని. బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్ డిమాండ్ చేశారు. విద్యానగర్ లోని బీసీ భవన్ వద్ద విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.రాబోయే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలో గెలిచిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి బహుజన ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పార్టీలు మేనిఫెస్టో లో బీసీల పట్ల తమ వైఖరిని ప్రకటించాలి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ వ్యతిరేక విధానాలు అభిలంబిస్తున్న రాజకీయ పార్టీలను భూ స్థాపితం చేస్తాం అన్ని రాజకీయ పార్టీ లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుంది అని తెలిపారు.బీసీలను అనుగదొక్కేపార్టీలకు బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.రాజేందర్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శివకుమార్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ- ముషీరాబాద్

ముషీరాబాద్ నియో జక వర్గం లోని మహంకాళి దేవాల యంలో చైర్మెన్ ఎయిర్టెల్ రాజు ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్ర´మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలోడివిజన్ల అధ్యక్షులువై శ్రీనివాస్,మోజెస్,నాయకులు పాల్గొన్నారు

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి

రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 28వ తేదీ శనివారం జరుగు తుందని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షే మ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు ఎల్బీ నగర్ కామినేని ఆసమీపంలో ని ఎస్.కె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు సమ్మేళనం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు తెలం గాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చుకునే విధంగా సమ్మేళనంలో తీర్మానాలు ఉంటాయని ఆయన తెలిపారు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులందరు సమావేశంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమకారుల ందరూ వచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

29న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-అంబర్‌పేట

శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ ఆదుకియాస్ ఫిజియోథెరఫి క్లినిక్‌లో 29వ తేదీన ఆదివారం యశోధ హాస్పిటల్ సోమా జిగూడ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ప్రకటిం చారు. కార్డియాలజీ, ఆర్థోఫెడిక్ వైద్య సేవలతో పాటు బీపీ, షుగర్, జీఆర్ బీఎస్, ఈసీజీ, 2డి ఎకో తదితర వైద్య పరీక్షలను ఉచితంగా అం దిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్: 9967031943, 9063888014ను సంప్రదించాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుంది

ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ- ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుందని బిఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మె ల్యే ముఠా గోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లోని కుమ్మరి యువజన సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అభ్యర్థి ముఠా గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అనంతరం గాంధీనగర్ డివిజన్‌లోని బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించానన్నారు. ప్రతి రోజు ప్రజలతో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ఆదర్శవంతమైన



నియోజకవర్గంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. నేను చేసిన అభివృద్ధి అత్యధిక మెజా రిటీతో నన్ను గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ,కవాడిగూడ గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, రాకేష్ కుమార్, నాయకులు ముఠా నరేష్, ముచ్చాకుర్తీ ప్రభాకర్, బొట్టు శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్, కరిక కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు

దళిత ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీకే తమ మద్దతు



తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే దళితుడిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తుందో ఆ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉం టుందని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్య క్షులు కొమ్ముల సంపత్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సుంకుసాల సంపత్ మాదిగ స్పష్టం చేశారు.శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడిచినా మాదిగల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని పార్టీలు మాదిగల ఓట్లతో గద్దెక్కి వారి సంక్షేమం, అభివృద్ధి విస్మ రించాయన్నారు.దళిత బంధు పథకంలో రెండేళ్లుగా కనీసం 10 శాతం అమలు చేయలేదని మండిపడ్డారు.కేవలం ఎమ్మెల్యేల అనుచరులకే దళిత బంధు స్కీం అందిందన్నారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక హామీని ప్రభుత్వాలు అమలు చేయలేదని మండిపడ్డారు.ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగల జనాభా దమాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పోతగల్ల శ్రీనివాస్, నాయకులు శ్రావణ్, నాగరాజు, శివ, ప్రవీణ్, అశోక్, తెలంగాణ పౌర హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రీహరి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎర్రోల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'స్వీప్'పై అవగాహన

(మొదటిపేజీ తరువాయి)

ఇంజినీరింగ్, డిగ్రీ, తదితర 55 కళాశాలల్లో 18 ఏండ్లు నిండిన విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించి వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టారు. 31,367 మంది విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 286 కాలనీలు, బస్తీలు, ప్రజల సమూహం ఉన్న ప్రదేశాల్లో ఈవీఎమ్, వీవీ ప్యాట్లతో కూడిన రెండు ఎల్ఈడీ వాహనాలతో ప్రజలకు ఓటు వేయడం.. తదితర విషయాలపై అవగా హన కల్పించారు. జిల్లాలో ఇప్పటి వరకు వీవోలు, సీఎల్ఎఫ్‌లు, ఎస్ఎల్ఎఫ్‌లు, ఏఎల్ఎఫ్ సంఘాలతో 554 సమావేశాలు ఏర్పాటు చేసి కొత్త ఓటర్ల నమోదు, సవరణలతో పాటు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేయడంపై మహిళలకు అవగాహన చేపట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు కొత్త ఓటరు నమోదు కోసం విద్యార్థులతో 98 అవగాహనా ర్యాలీలు చేపట్టారు. జిల్లాలో స్వీప్‌లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, ఇప్పటికే ఉన్న ఎపిక్ కార్డు నవీకరణ, దిద్దుబాటు, ఓటు ప్రాముఖ్యతపై ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అధారిటీ వారికి అవగాహన కల్పించారు. జిల్లాలో స్వీప్‌లో భాగంగా 17 మార్నింగ్ వాకర్స్ పార్కుల్లో ఓటు వేయడం, ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఉన్న 1,36,255 మంది ట్యాక్స్ పేయర్స్, ఓటరు నమోదు, సవరణలపై ఎస్ఎంఎస్‌ల ద్వారా సందేశాలు పంపించారు. మల్కాజిరి, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఉన్న ట్యాక్స్ పేయర్స్‌కు జీహెచ్ఎంసీ ద్వారా సందేశాలు పంపించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నివాస సంక్షేమ సంఘాలకు, కాలనీల్లో, బస్టాండ్లు, మాల్స్, థియేటర్, జనసమూహం ఉన్న ప్రదేశాల్లో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

విద్యార్థి ఉద్యమకారులను విస్మరించిన వాళ్లకు బుద్ధి చెప్తాం

టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ



నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగులకు పూర్తి భరోసా కల్పిస్తూ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలను విడుదల చేయాలని, తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థుల త్యాగాలకు, పోరాటాలకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని టీఎస్ జేఏసీ ఓయూ జేఏసీ చైర్మెన్ గాదె వెంకట్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు త్యాగాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలువిస్మరిస్తున్నాయి. ఉద్యమ కాలంలో విద్యార్థులు రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, ప్రజలను ఐక్యం చేసిన చరిత్ర విద్యార్థి ఉద్యమ నేతలకే ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ-ఓయు జేఏసీ నాయకులు డాక్టర్ కందుల మధు, డాక్టర్ వెంకట గల్లా వెంకట్, సాగబోయిన పాపారావు, ఓదేలు,పూసల రమేష్, అందె కృష్ణ,జానీ, గద్ద క్రాంతి కిషోర్, నోముల వంశి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో మాయమాటలు నమ్మొద్దు

● మంత్రి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ-బేగంపేట్

ఎన్నికల సమయంలో మాయమాటలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని భోలఖ్ పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్లన్న దేవాలయం నుండి పాదయాత్రను ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ మేకల మండి ప్రభుత్వ పాఠశాల వరకు ఈరోజు ప్రచారం కొనసాగింది. ప్రతి ఇంట మంత్రికి ఘనస్వాగతం పలికారు. మంగళ హారతులు పట్టి, నుదుటన కుంకుమ తిలకం దిద్దారు. శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇండ్లపై నుండి తమ అభిమాన నాయకుడిపై పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరు మీకే మా ఓటు అంటూ ప్రకటించారు. హరిజన బస్తీ, మేకల మండి ప్రభుత్వ పాఠశాలల వద్ద స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లకోసం గద్దల్లా వాలిపోతారని, ఎన్నికల అనంతరం అడ్రస్ ఉండరని విమర్శించారు. మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అత్యధికంగా నిరుపేదలు నివసించే హరిజన బస్తీలో అర్హులైన దళిత బంధు, పక్కా ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం క్రింద 3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని వారికి కూడా వస్తాయని, ఇప్పటికే లక్ష ఇండ్లు నిర్మించి 70 వేల ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఇంకో 30 వేల ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం నిర్మిస్తుందని ప్రకటించారు. జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికలలో మరోసారి కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు.



కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు : తలసాని శ్రీనివాస్‌యాదవ్

కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని, ఈ సారి కూడా తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాడు చేయని అభివృద్ధిని నేడు చేస్తామంటే ఎవరు నమ్మరన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ సావిత్రి, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు, ఏసూరి మహేష్, ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీపతి, మహేందర్, అరుణ్ గౌడ్, నాగలక్ష్మి, లక్ష్మి, అనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. సంతోష్



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని శాంతి నగర్ చౌరస్తా, ఆర్య నగర్, వినోబా నగర్, రామాలయం, లాలాపేట బ్రిడ్జి అంబేడ్కర్ విగ్రహం, మసీదు వద్ద ప్రచారం చేపట్టారు. ఈ పాదయాత్రకు స్థానికులు ప్రజలు మసీదు వద్ద ఆదం సంతోష్ ను గెలిపించుకుంటామని స్వాగతం పలికారు. సంతోష్ మాట్లాడుతూ. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పాదయాత్రకు జనం నీరాజనం పలుకుతుంటే డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పాదయాత్రను స్థానికులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ను పద్మారావు ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని, సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజావ్యతిరేక పాలనను కొనసాగించారని ఎద్దేవా చేశారు. పద్మారావు సికింద్రాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హర్షద్, శైలెందర్, బ్రహ్మాజీ, గణేష్ యాదవ్, రవి, అశోక్, దాడిగా సందీప్ రాజ్, జయరాజ్, అనిల్, బబ్లూ, చక్రధర్, షకీల్ ఖాన్, వెన్ను నర్సింగరావు, పాల్గొన్నారు.

బిల్లా పవన్ రౌడీ షీటర్ అరెస్ట్- డిమాండ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌గా ఉన్న గువ్వల పవన్- అలియాస్ బిల్లా పవన్ ను శుక్రవారం అరెస్ట్ చేసి మధుర నగర్ పోలీసు రిమాండ్‌కు తరలించారు. పోలీ సులు తెలిపిన వివరాలు ప్రకారం, ఇటీవల రౌడీషీటర్ బిల్లా పవన్‌ను విచారించి ఎలాంటి నేరాలు చేయకుండా ఉండాలని హెచ్చరించి బైండోవర్ చేసినట్లు, రౌడీ షీటర్ తిరిగి బెదిరింపులకు పాల్పడుతూ ఎల్లారెడ్డి గూడలో ఫ్లాట్ నెంబర్ 83 హౌస్ నెంబర్8-3-318/బీ/బీ3 ఇంటిలో గతంలో ఉన్న కిరాయిదారుడు ఖాళీ చేయగా, ఇంటి యజమాని అనుమతి లేకుండా ఇంటిలో ఉంటూ ఇంటి యజ మానిని బెదిరించి ఇల్లు ఖాళీ చేయాలంటే ఐదు లక్షలు ఇవ్వాలని కత్తితో బెదిరించినట్లు తెలిపారు. యజమాని ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు బిల్లా పవన్ ఉంటున్న ఇంటి వద్దకు చేరుకొని వివరాలు సేకరించి, తన ఇంటిని పరిశీలించగా రెండు కిలోల గంజాయి ప్యాకెట్లు ఇంట్లో ఉన్నట్లు గుర్తించి వెంటనే బిల్లా పవన్‌ను అరెస్ట్ చేసి, ఇంటి యజమానిని బెదిరించినందుకు, గంజాయి అమ్ముతున్నట్లు రెండు నేరాలపై అతనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్ఐ సాయి నాథరెడ్డి తెలిపారు.

'సమస్యల కుప్ప'గా సికింద్రాబాద్

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరించాలి
సీపీఐ కార్యదర్శి సికింద్రాబాద్ కాంపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడలోని దూద్‌బాయ్ బస్తీ కమ్యూనిటీహాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ ఆటో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కొమురెల్లి బాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించాలని అనేక ఆందోళనలను, నిరసనలు చేపట్టిన నేటికీ ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేదని,10 సంవత్సరాలుగా పెరుగుతున్న డీజిల్,పెట్రోల్ ధరలకు అనుగుణంగా మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పెట్టారన్నారు. ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమాగం చేసిన బీఆర్ఎస్‌ను రేపు జరగబోయే ఎన్నికలలో ఆటో డ్రైవర్ల అంతా ఏకమై ఈ ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని తీర్మానం చేశారు. "సమస్యల కుప్ప"గా సికింద్రాబాద్ నియోజకవర్గం సమస్య ల కుప్పగా తయారైందని నియోజకవర్గంలోని పార్సిగుట్ట, మెట్టుగూడ, అడ్డగుట్టను' బంజారా హిల్స్'గా మారుస్తానని చెప్పి కనీసం త్రాగడానికి మంచినీళ్లు కూడా కల్పించలేదన్నారు. నియోజకవర్గంలో కేవలం ఎన్నికల ఆరు నెలల ముందు శంకుస్థాపనలతో హడావుడి తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ ఓటమితోనే నియో జకవర్గం అభివృద్ధి అవుతుందని, నియోజకవర్గ ప్రజలంతా ఆలోచించి ఓటుతో టిఆర్ఎస్ ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎండి,ఉమరాన్, వైస్ ప్రెసిడెంట్ లతీఫ్, జోగురాములు, హను మంతు, ఆంజనేయగౌడ్, లడ్డు, అంజి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు నిరసన వెల్లువ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు నియోజకవర్గంలో అడుగడుగున నిరసనలు వెల్లు వెత్తుతున్నాయి. మొన్న పార్సిగుట్టలో ఓ మహిళ తమ బస్తీకి పద్మారావు తొలి రోజే ప్రచారానికి రావద్దని, డప్పు కొట్టి నిరసన తెలిపిన విషయం తెలిసిందే, శుక్రవారం ఇలాంటి చేదు అనుభవమే తనక డివిజన్ మానికేశ్వరినగర్‌లో పద్మారావు గౌడ్ కు ఎదురైంది. మనికేశ్వరి నగర్ ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించలేదని బస్తీవాసులు ఆయనను అడ్డుకొని నిలదీశారు. రానున్న ఎన్నికల్లో ఓడించి తీరుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించే వరకు పద్మారావు బస్తీలోకి అడుగు పెట్టకూడదని వారు మండిపడ్డారు. " వి వాంట్ హాస్పిటల్, పద్మారావు గో బ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన " వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలోని మాణికేశ్వరి నగర్ లో పార్టీ కార్యకర్తలతో కలిసి పద్మారావు గౌడ్ ప్రచారం ప్రారంభించారు. బస్తీ కమాన్ వద్దనే బస్తీవాసులు ఆయనను అడ్డుకొని నిలదీశారు. పలువురు బస్తీవాసులు మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణం కోసం126 రోజులు దీక్షలు చేపట్టిన ఏ ఒక్కరోజు కూడా పద్మారావు వచ్చింది లేదని, ఎన్ని సార్లు పోయి మొర పెట్టుకున్న పద్మారావు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే డప్పు కొట్టి చెప్తామని తెలిపారు. నిరసనలో మానికేశ్వరి నగర్ వాసులు పాల్గొన్నారు.

గెలిపిస్తే ఆసుపత్రి నిర్మాణం చేస్తా :

బస్తీలో స్థలం లేని కారణంగా ఆసుపత్రి నిర్మాణం జరగలేదని పద్మారావు గౌడ్ అన్నారు. ఉన్న స్థలం ఉస్మానియా యూనివర్సిటీది కావడంతో ఆస్పత్రి నిర్మాణం విషయంలో జాప్యం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే యూని వర్సిటీ అధికారులతో మాట్లాడి ఆస్పత్రి నిర్మాణం జరిపిస్తానని చెప్పారు.

ప్రో.వనమాల.ఉమామహేశ్వర్ కు ప్రతిష్టాత్మక పురస్కారం

నవతెలంగాణ-ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మెకానిక్ ఇంజనీరింగ్ విభాగం ప్రో.వనమాల.ఉమామహేశ్వర్ కు ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. సొసైటీ ఆఫ్ ఆటోమేటివ్ ఇంజినీర్స్ ఇండియా అనే ప్రతిష్టాత్మకం అయిన సంస్థ నుండి దక్షిణ భారతదేశ విభాగం అందించే లీడర్ షిప్ అవార్డ్‌ను అయిన ఇటీవలే చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందుకున్నారు. ఎస్ఎఈ ఇండియా దక్షిణ భారతదేశ విభాగం పనితీరులో గొప్ప నాయకత్వ పాత్ర పోషిం చినందుకు గాను అయినకు అవార్డ్ వరించింది. ప్రో.ఉమామహేశ్వర్ ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఈ కాలేజియేట్ క్లబ్‌ను స్థాపించి గత 10 సంవత్సరా లుగా విద్యార్థులను ప్రోత్సాహించారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఉపాధి కల్పన మరియు నూతన వాహనాల రూపకల్పనలో విశేష కృషి చేశారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచిదన్నారు.

బస్తీ వాసుల నుంచి అనూహ్య స్పందన

- మణికేశ్వరి నగర్‌లో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఇంటింటి ప్రచారం
- ఆసుపత్రి నిర్మాణం తమతోనే సాధ్యమని పద్మారావు గౌడ్ స్పష్టీకరణ
- పద్మారావుకు పూర్తి మద్దతు తెలిపిన వివిధ సంఘాల నేతలు



నవతెలంగాణ-ఓయూ:

తన ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ శుక్రవారం తార్నాక మునిసిపల్ డివిజన్ పరిధిలో మణికేశ్వరి నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు, నేతలతో కలిసి మణికేశ్వరి నగర్ బస్తీలోని అన్ని గల్లీల్లో ఇంటింటికీ తిరుగుతూ పాదయాత్రను నిర్వహించారు. ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పద్మారావు గౌడ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పలు ప్రదేశాల్లో స్థానికులు హరతులతో, పూలతో స్వాగతం పలికి ఎన్నికల్లో విజయం తథ్యమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించామని,మరో అవకాశం కల్పించి తనను గెలిపించాడంతో పాటు సీఎం కెసిఆర్‌కు హ్యాట్రిక్ సాధించాడంలో సహకరించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో నిలుస్తున్నామని, ఎన్నో సమస్యలను పరిష్కరించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్ ను అగ్ర స్థానంలో నిలుపుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత, బీఆర్ఎస్ యువ నాయకులు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్, త్రినేత్ర గౌడ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం అద్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ అధ్యక్షుడు ఆలకుంట హరి, నేతలు కరాటే రాజు, కంది నారాయణ, లింగాని శ్రీనివాస్ లతో పాటు మనికేశ్వరి నగర్ ప్రాంతానికి చెందిన పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణానికి కృషి

మణికేశ్వరి నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలన్న స్థానికుల అభిమతాన్ని తాము గౌరవించమని, ప్రభుత్వం నుంచి అనుమతిని పొందమని తెలిపారు. స్థల సేకరణ, నిధుల మంజూరు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆసుపత్రిని తామే నిర్మిస్తామని స్పష్టం చేశారు. స్థానికులతో కలిసి ఈ అంశం పై గౌరవ మున్సిపల్ మంత్రి కేటీఆర్‌తో సంప్రదించమని, ఆసుపత్రి నిర్మించే విషయాన్ని వివాదం చేయరాదని ఆయన సూచించారు. ఇచ్చిన హామీలు నేరవేర్చమని, వాగ్దానాలు చేయని పనులను కూడా చేపట్టిన ఘనత తమదేనని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

జీవనశైలి, ఒత్తిడే 'స్ట్రోక్'కు మూలం

- అపోలో హాస్పిటల్స్ డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జీవనశైలి, ఒత్తిడి మూలంగా యువతలో స్ట్రోక్ ప్రమాదం అధికంగా ఉందని అపోలో ఆస్పత్రి(జూబ్లీహిల్స్) న్యూ రాలజిస్ట్ డాక్టర్ సీ రాజేష్ రెడ్డి తెలిపారు. ప్రపంచ స్ట్రోక్ డే అక్టోబర్ 29 పురస్కరించుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. మెదడుకు రక్తాన్ని తీసుకువెళ్లే రక్తనాళాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా అడ్డుకోవడం వల్ల స్ట్రోక్ వస్తోందన్నారు. దీనినే న్యూరోలాజికల్ లోటుగా చెప్పొచ్చన్నారు. ఇస్కీమిక్ స్ట్రోక్ అని పిలుస్తారన్నారు. రక్తనాళాలు చీలిపోవడం వల్ల మెదడులోకి రక్తం లీకేజ్ అవుతుందన్నారు. దీనిని హెమరేజిక్ స్ట్రోక్ అంటారు. ఇస్కీమిక్ స్ట్రోక్ సర్వసాధారణమని, ఈ స్ట్రోక్‌లు 80-85 శాతం ఉండగా, మిగిలినవన్నీ హెమరేజిక్ స్ట్రోక్‌లు అన్నారు. భారతదేశంలో 'స్ట్రోక్' అనేది వైకల్యానికి ప్రధాన కారణ మని, మరణాలకు రెండో సాధారణ కారణమని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రతి 40 సెకన్లకు కనీసం ఒక స్ట్రోక్, ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మరణం సంభవిస్తుందన్నారు. స్ట్రోక్ ప్రారంభమైన తర్వాత ప్రతి నిమిషానికి 1.9 మిలియన్ల మెదడు కణాలు చనిపోతాయన్నారు. చికిత్స జరగని ప్రతి గంటలో మెదడు దాదాపు 3.6 సంవత్సరాల సాధారణ వృద్ధాప్యంలో ఉన్నంత న్యూరాన్‌లను కోల్పోతుందని తెలిపారు. ఎవరికైనా స్ట్రోక్‌ను సూచించే లక్షణాలు ఉంటే, మెదడును రక్షించడానికి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని తెలిపారు. కొంతమంది రోగులు స్ట్రోక్ లక్షణాలను కలిగి ఉండవచ్చు, కానీ టీఐఏ (ట్రాన్సియెంట్ ఇస్కీమిక్ అటాక్) ప్రారంభమైన కొన్ని గంటల్లోనే పూర్తిగా మెరుగుపడవచ్చని తెలిపారు. టీఐఏ ఉన్న రోగులను మెడికల్ ఎమర్జెన్సీగా పరిగణించాలని, పెద్ద స్ట్రోక్ నివారణకు వీలైనంత త్వరగా చికిత్స ప్రారంభించాలని తెలిపారు. స్టోక్‌కి ముఖ్యంగా ఇస్కీమిక్ స్ట్రోక్‌కి సాధారణ కారణాలు హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు), డయాబెటిస్ మెల్లిటస్, అధిక రక్త కొలెస్ట్రాల్, సిగరెట్ తాగడం, గుండె జబ్బులు, అధికంగా మద్యం తీసుకోవడం, జీవనశైలి, అధిక ఒత్తిడి కారణమన్నారు. ప్రపంచ స్ట్రోక్ డే ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం థీమ్ 'మేమంతా కలిసే ఉన్నాం, ఇది స్ట్రోక్ కంటే గొప్పది' అని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో స్ట్రోక్ ను అధిగమించవచ్చన్నారు. ఫైబర్, ప్రొటీన్లు, పండ్లు, సలాడ్‌లు, సాధారణ కార్బోహైడ్రేట్‌లు, కొవ్వు తక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. వారంలో ఎక్కువ రోజులు నడక, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు కనీసం 30-40 నిమిషాలు.చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చన్నారు. హెచ్టీఎన్, డీఎం ఉన్న వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ధూమపానాన్ని పూర్తిగా మానేయాలని తెలిపారు. మద్యపానాన్ని మానేయడం లేదా మితంగా తీసుకోవాలని తెలిపారు.

ఒకటో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి నందిత పాదయాత్ర

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్‌లో సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఉన్నారు. శుక్రవారం 1వ వార్డు పరిధిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు రెడ్డితో కలిసి బోయిన్ పల్లి పెద్ద తోకట్ట, కట్టెల మండి, కంసారి బజార్, చింతల్ బస్తీల్లో పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరిగి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, బీఆర్ఎస్ వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలోఅనిత ప్రభాకర్ బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, రామక్రిష్ణ, శ్రీనివాస్, మీనా భాస్కర్, అసిమ్ ఖాన్, ఇర్ఫాన్, నవీన్, పద్మ ప్రభు గుప్తా, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన కార్యక్రమం

- ప్రారంభించిన యశోద హాస్పి

నవతెలంగాణ-బేగంపేట్



వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా యశోద ఆస్పత్రిలో సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ పోలీస్ కమీషనర్ శ్రీ. జి. సుధీర్ బాబు, ప్రారంభించారు. ఈ సందర్భంగా యశోద ఆస్పత్రి సికింద్రాబాద్, బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లలో కొత్త చికిత్సలు, సాంకేతికతలపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వాహకులు నిర్వహించారు. పక్షవాతం (బ్రెయిన్ (స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైనవ్యాధి. అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగుడిగా మారుస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మహిళలతో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగాహన రావడం ఎంతో అవసరమని, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ పోలీస్ కమీషనర్ శ్రీ. జి. సుధీర్ బాబు, తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డా. పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ అనేది తెలియకుండానే ఒక వ్యక్తిని కుంగదీసే ప్రమాదకరమైనది. మొట్టమొదటి సరిగా యశోద హాస్పిటల్స్‌లో బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం "మెకానికల్ థ్రోంబెక్టమీ" అని పిలువబడే ఒక కొత్త చికిత్సా సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం, ప్రాణాపాయం నుండి కాపాడుతోందన్నారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డా.పవన్ గోరుకంటి చెప్పారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఆర్. ఎన్. కోమల్ కుమార్ న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, డాక్టర్. షాహ్యాన్ మొహ్సిన్ సిద్ధిఖీ, మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తరువాత రక్త నాళాలను తిరిగి తెరవడానికి రెండు చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

గట్టి ఎముకల నిర్మాణం కోసం వ్యాయామం పౌష్టిక ఆహారం ఎంతో మేలు..

నవతెలంగాణ - బంజారా హిల్స్



గట్టి ఎముకల నిర్మాణంపై దృష్టి కేంద్రీకరిస్తూ ఎముకల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలనీ కనీస శరిరకా వ్యాయామం ఎంతో అవసరమని సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.నటేష్ కొలుసు అన్నారు. ఏటా ఆక్టోబర్ 20న ప్రపంచ ఆస్టియోపొరోసిస్ దినంగా విశ్వవ్యాప్తంగా నిర్వహిస్తారు. మధ్యవయస్సు దాటిన వారందరూ నియమిత కాలాలలో ఎముకల యొక్క సాంద్రతను పరీక్షించు కోవాలని వైద్య నిపుణుల సూచిస్తు ఆస్టియోపొరోసిస్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు విరించి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ డా.ఉదయ ప్రకాష్ రెడ్డి,సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజస్టు,డా.కెయస్ నాయక్,కన్సల్టెంట్ గైనకాలజిస్టు, డా.శ్రీదేవి గుత్త,డా.బేలూహ,సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు,డా నవీన్ కుమార్ మత్తెవాడతో పాటు పాటూ వేదుల సత్యన్నారాయణ,వైస్ ఛైర్మన్,విరించి గ్రూపు వారు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా స్టియోపొరోసిస్ ద్వారా ఏర్పడే పలు ఆరోగ్యపరమైన ఇబ్బందులను ఎలా దూరం చేసుకోవచ్చనే అంశంపై వైద్యులు,వైద్య సంస్థలు దృష్టి సారిస్తాయి. మహిళలలో మెనోపాజ్ అయిన పిమ్మట 5 నుంచి 7 సంవత్సరముల తర్వాత ఈ ఆస్టియోపొరోసిస్ వ్యాధిని ఎక్కువగా గమనించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి కారణంగా వారి ఎముకల సాంద్రత కనీసం 20 శాతానికి పడిపోతు న్నట్లు తేలిందని వివరించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటూ క్యాంపులో పాల్గొన్న పలువురికి వైద్యులు సలహాలు, సూచనలు అందించారు .అవసరమైన వారికి తదుపరి చికిత్స అందించనున్నురు.వారం రోజుల పాటూ జరిగిన కార్యక్రమాలకు ముగింపు పలికారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

ఆదరించండి అండగా ఉంటా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్‌లో ఎమ్మెల్యే సీనియర్ సిటిజన్ సభ్యులతో కలిసి వారి మద్దతు కొరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, గోపాల్ రెడ్డి, అచ్యుతరావు, పండరి, విజయ్ కుమార్, రాజలింగం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణ సాధరణ ఎన్నికల నేపథ్యంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు జరిపిన తనిఖీలలో 20 కిలోల గుంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎం.అరుణ్ కుమార్ అదేశాల మేరకు, AP&TS బి.ముకుందరెడ్డి పర్యవేక్షణలో DTF మల్కాజిగిరి, STF హైద్రాబాద్, SOT మల్కాజిగిరి, SHO మల్కాజిగిరి లతో కూడిన బృందం శుక్రవారం ఉదయం మౌలాలి రైల్వేస్టేషన్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీలో మహేంద్ర సేథీ S/O విజయ్ సేథీ అను వ్యక్తి అనుమాస్పదంగా కనిపించగా, అట్టి వ్యక్తి వద్ద గల బ్యాగ్‌లో 20 కిలోల గంజాయి పట్టుబడింది. విచారణలో ఇట్టి గంజాయిని ఒడిస్సా నుండి తీసుకువచ్చానని తెలిపాడు. అదే విధంగా మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఉన్న బ్యాగ్‌లో 2 kgల గంజాయి లభించింది. వ్యక్తి ఆచూకీ లభించలేదు .ఇట్టి తనిఖిలలో DTF ఇన్స్పెక్టర్ భరత్ భూషన్, మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ ఎం.లక్ష్మణ్ సింగ్, ఎస్.ఐలు కుమారస్వామి, ధన్ రాజ్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఏ పార్టీ పజల కష్టాలు పట్టించుకోలేదు



- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవులు రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 60 ఏండ్లుగా బాలానగర్ ప్రజల కష్టాలను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదని, అనేక సంక్షేమ పథకాలతో పాటు బాలానగర్ వాసుల కష్టాలను తీర్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టేయేనన్నారు. దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో ఇబ్బంది పడుతున్న బాలానగర్ వాసులకు రూ.400 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మించడమే గాక కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనేక అడ్డంకులు సృష్టించినా పరిష్కారం కాని రోడ్డు సమస్యను, దిల్ కుష్ నగర్ వాసులకు పరిష్కరించడం, ఇందిరానగర్ వాసులకు రోడ్లు, డ్రయినేజీ, మంచినీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి చారిత్రాత్మకమైన పనులను సంకల్ప బలంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పూర్తి చేశామని, వీటిన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాలైన కమ్యూనిటీ హాల్స్, 24 గంటల విద్యుత్, మంచినీటి వంటి సౌకర్యాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంతో అభివృద్ధిని, అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న బీఆర్ఎస్ పార్టీని తిరిగి మళ్ళీ గెలిపించుకుందామని, అందరం అన్నదమ్ముల వలె సుఖసంతోషాలతో జీవించాలంటే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి



- **మైనంపల్లి వాణి హన్మంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అభివృద్ధి,సంక్షేమం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని ఎమ్మెల్యే హన్మంతరావు సతీమణి మైనంపల్లి వాణి అన్నారు. శుక్రవారం ఆమె వినాయక నగర్ డివిజన్ పరిధిలోని పర్యటించారు. కాలనీ వాసులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాలనీ వాసుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఎలక్షన్ అయిపోయిన తర్వాత మీ సమస్య ఏదైనా నేను మీకు అండగా ఉండి పరిష్కారం చేస్తానని హమీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని తెలిపారు. ఈసారి ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి



- **కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే దక్కుతుందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని 3వ ఫేజ్‌లో కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేల కోట్ల రూపాయలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఎన్టీఆర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి సహకరించిన గొప్ప నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కొనియాడారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎటువంటి లోటు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చారన్నారు. అనేక పార్కులు, ఓపెన్ జిమ్ లు, మహిళలకు శిక్షణా తరగతులు అందించి వారి ఉపాధికి మార్గం చూపించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశీర్వదించి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, కట్టా నరసింగరావు, నారాయణరాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యం



- **మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు సి.హెచ్. ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో టి.అంజయ్య నగర్ నుంచి పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల్గొని మాట్లాడుతూ పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికీ, ప్రతి గడపకు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు



- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వం, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్‌లో గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ నెహ్రూ నగర్‌కు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నూతన పరిశ్రమలు, ఐటీ హబ్‌ల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న అది ఒక్క కేసీఆర్‌కే సాధ్యం అని ప్రజలు విశ్వాసంతో నమ్ముతున్నరని తెలిపారు. స్కాములు చేసే కాంగ్రెస్ పార్టీ, మతతత్వ విద్వేష రాజకీయాలు చేసే బీజేపీ పార్టీలకు నియోజకవర్గంలో చోటు లేదని ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, జాఫర్, ఇమ్రాన్, రేహాన్, ఇమ్రాన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావును గెలిపించుకుందాం



- **మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్‌లో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణారావును మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా జనతా నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రచారాన్ని ప్రారంభిం చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ,గల్లీ గల్లీలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావు ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రాంతీయ భేదాలు చూపకుండా అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, ఎన్నికల వేళ ఓట్ల కోసం వచ్చి మాయమాటలు చెప్పే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని శ్రావణ్ కుమార్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, డివిజన్ పరిశీలకులు నరేంద్ర ఆచార్య, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

ఘనంగా కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుక



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇన్‌చార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పూలబొకే శాలువతో సన్మానించి, హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సంతోష్, ప్రభాకర్, కన్నా గౌడ్, రామకృష్ణ, మల్లేష్, సాయి, జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను విధుల నుండి తొలగించాలి



- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మమతను వెంటానే విధుల నుండి తోలగించాలని శుక్రవారం తెలంగాణ చీఫ్ ఎలెక్ట్రోల్ ఆఫీసర్(సీఇఓ)ను కలిసి కూకట్ పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పిర్యాదు చేశారు. ఏళ్ళ తరబడి ఇక్కడే తిష్టవేసి, అధికార పార్టీకి ఏజెంట్ గా పనిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో బదిలీ అయిన గంటల వ్యవధిలోనే తన పలుకుబడితో ఆర్డర్లు ను నిలుపుదల చేసుకుని ఇక్కడే విధులు నిర్వహిస్తుందని వాపోయారు. గత ఎన్నికల్లో కూడా పరోక్షంగా అధికార పార్టీకి లాభం చేకూరేలా చేసిందని తెలిపారు. కావున జెడ్సి మమతను వెంటనే తొలగించి, ఏలాంటి ఎన్నికల విధులు కేటాయిచకుండాలని డిమాండ్ చేశారు. అలాగే కమ్యూనిటీ మేనేజర్స్ ను ప్రభావితం చేసి, మహిళా పొదుపు సంఘాలను, మీ సేవ ఉద్యోగుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ కె. రాజు ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు కె. రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు రమేష్ బాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిటకోరు కృష్ణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిషేర్మన్ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, ముక్తర్ అహ్మద్, అఖిల్, షానూర్ పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌లో కనీసం ఇద్దరు ఏజెంట్లయినా ఉండాలి

- శిక్షణ తరగతులను ఆషామాషీగా తీసుకోవద్దు
- ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు దిశానిర్ధేశం
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులకు సూచించారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో దోమలగూడలో పీ.ఓ, ఏ.పీ.ఓ పోలింగ్ సిబ్బందికి ఏ.వీ. కళాశాలలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రైనింగ్ క్లాస్‌లను ఆషామాషీగా తీసుకోకుండా సీరియస్‌గా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పీ.ఓ.లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతపై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటలలోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కొందరు పీ.ఓలు శిక్షణకు రాకుండా తప్పులు చేస్తారాని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈ.వీ.ఏంలు తీసుకుని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత పీ.ఓ. లేదన్నారు. పొలిటికల్ ఏజెంట్ మిమ్ములను ప్రశ్నించే అవకాశం ఉందని, దానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత పీ.ఓలపైనే ఉందన్నారు. పోలింగ్ డే రోజు మీరే బాస్ ఎవ్వరికీ బాధ్యత ఉండదని, పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సస్పెండ్ చేస్తే ప్రభుత్వం కూడా పట్టించుకోదని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లోని టౌన్ పోలింగ్‌లో ఏజెంట్ కూడా గుర్తుపట్టరని ఏదైనా సమస్య వస్తే ఎన్నికల పీ.ఓ బుక్ ఫాలోకావాలన్నారు. పోలీస్ బూత్ సమీపంలో బీ.ఎల్.ఓ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ ఓటరు జాబితా లిస్ట్ కూడా ఉంటుందని దానిని పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే లోనికి రానివ్వాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయానికల్లా రావాలని కోరారు. ఓటరు స్లీప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 12 ఐడి కార్డులో ఏదో ఒకటి తీసుకొని రావాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్, దోమల నివారణకు ఒడోమస్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సారీ ఎన్నికల కమిషన్ ఎన్నికలలో పాల్గొనే మహిళ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ.వీ.ఏంల బాధ్యత పీ.ఓలదేనని అన్నారు. పోలింగ్ ఏజెంట్ స్థానిక పోలింగ్ స్టేషన్‌లో ఉంటే అతనికి ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ ఆర్.ఓ అధికారులు పాల్గొన్నారు.

మతసామరస్యాలకు ప్రతీక గ్యార్వి ఉత్సవాలు



- కోలన్ హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మత సామరస్యాలకు ప్రతీకగా గ్యార్వి ఉత్సవాలు నిలుస్తాయని మాజీ ఎంపీపీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. గాజుల రామారం డివిజన్ పరిధిలోని గాజుల రామారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ లాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గార్వి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. 2024 లో కేంద్రంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో ముస్లిం సోదరులకు సముచిత స్థానం కల్పించేది కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. అనంతరం కొలన్‌ను గ్యార్వి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు, యువకులు పెద్ద పాల్గొన్నారు.



సీఎం కేసిఆర్ సోదరుడి కుమారుడు మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుకలు దూలపల్లిలోని వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ , మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కుత్బుల్లాపూర్ కు చెందిన కార్పొరేటర్లు మల్కాజిగిరికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్‌ను గెలిపించండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అంతరించి పోయే రోజులు వస్తున్నాయని, అదే సందర్భంలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్‌లో గురువారం రాత్రి కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కాలని వాసులతో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు పథకాలను వివరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణ రాజ్, సత్యమూర్తి, వెంకటేష్ యాదవ్, బాబు, సత్యనారాయణ, బీ కే పార్థసారథి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కె.యం. ప్రతాప్ మద్దతు కోరిన కొలన్ హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం. ప్రతాప్‌ని, యువజన నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. పి. విశాల్ గౌడ్‌ను కుత్బుల్లాపూర్‌లోని తమ నివాసంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కలిశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున తమకు మద్దతు ఇయ్యాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన్నా కెఎం ప్రతాప్ పూర్తి మద్దతు ఇస్తానని గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తమకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కె.యం.ప్రతాప్ , కొలన్ హన్మంత్ రెడ్డికి శాలువతో సత్కరించారు. సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు , అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 28 . 2023 | www.navatelangana.com

ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వృద్ధులను, యువతను కలిసి కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు. ఈ ప్రచారంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి రాజకీయ అజ్ఞాని



- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- ఉద్యమ ద్రోహులతో నిండిన కారు
- కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమకారులు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కార్పొరేట్ రాజకీయాలు నడుపుతూ సీట్లు..కోట్లే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్న అజ్ఞాని మంత్రి మల్లారెడ్డి అని, రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న మంత్రిని మేడ్చల్ నుంచి తరిమి కొట్టాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నత్తి మైసయ్య నేతృత్వంలో 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు అన్ని వర్గాల సమిష్టి ఉద్యమాలతోనే తెలంగాణ సిద్ధించిందన్నారు. పోరాటల తెలంగాణలో ఉద్యమ ద్రోహులకు పెద్ద పీట వేస్తూ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ఉద్యమకారులను విస్మరించడం సిగ్గు చేటన్నారు. అనంతరం మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. నేడు అన్ని వర్గాలను మోసం చేయటమే మల్లారెడ్డి ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పాలమ్మి, పూలమ్మి పైకొచ్చిన మల్లారెడ్డి నేడు మేడ్చల్ ప్రజల ఆత్మగౌరవాన్ని అమ్మకానికి పెట్టారని వాపోయాడు. మల్లారెడ్డి ధన బలాన్ని మేడ్చల్ ప్రజలు ఆత్మగౌరవంతో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు రాపోలు రాములు మాట్లాడుతూ మోసానికి కేరాఫ్ అడ్రసు మల్లారెడ్డి అన్నాడు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నత్తి మైసయ్య మాట్లాడుతూ.. నాడు మేం ఉద్యమం కోసం కష్టపడుతుంటే మమ్మల్ని అవహేళన చేసిన వారే నేడు పదవులు అనుభవిస్తూ మమ్మల్ని మానసికక్షోభకు గురిచేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీలు ఊటుకూరి శారద, నత్తి జంగమ్మ,మాజీ వార్డ్ సభ్యురాలు సింగిరెడ్డి మంగమ్మ, తూర్పాటి లక్ష్మీసీనియర్ నాయకులు బొబ్బల లక్ష్మా రెడ్డి, సామల జైహింద్ రెడ్డి,తూర్పాటి యాదయ్య మైసగళ్ల జానీ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దూడేలా రామస్వామిల తదితరులు ఉన్నారు.

మహిళలను సంస్కార హీనంగా మాట్లాడం సరికాదు

- మహిళలు రాజకీయాలలో చురుకుగా ఉంటే ఓర్వలేనితనమా?
- రాపోలు రాములు ప్రీతి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వేదికలు దొరికితే చాలు ఉకదంపుడు ఉపన్యాసాలు దంచికొట్టే నాయకులకు రాజకీయాలలో చురుకుగా ఉండే మహిళలపై సంస్కార హీనంగా మాట్లాడం సరైంది కాదని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి, బొమ్మకు సుగుణ బాలయ్య, పులకండ్ల హేమలత జంగారెడ్డి, దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కోడలు, మల్లారెడ్డి హెల్త్ సీటి డైరెక్టర్ డాక్టర్ చామకూర ప్రీతిరెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు రాపోలు రాములు మీడియా సమావేశంలో ఇష్టానుసాంంగా మాట్లాడడం జరిగిందని ఇది మహిళల అభివృద్ధిని కించపరిచే విధంగా ఉందని అన్నారు. రాజకీయాలలో అపారమైన అనుభవం ఉన్న రాపోలు రాములు ఒక మహిళను పట్టుకుని ఇష్టానుసారంగా సంస్కారహీనంగా మాట్లాడడం సరికాదని అన్నారు. మహిళల పట్ల ఏలా నడుచుకోవాలో మీ పార్టీ మీకు నేర్పలేదా అని ప్రశ్నించారు. మీకు ఇంట్లో భార్య పిల్లలు ఉన్నారు వారు కూడా రాజకీయాలలోకి వస్తే ఇలా మాట్లాడితే ఏలా ఉంటుందో వారినే అడుగు అంటు హితవు పలికారు. ఇప్పటికైనా ప్రీతి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో మహిళల చేతిలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.

బూత్ కమిటీలపై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ బూత్ స్థాయి కమిటీల నిర్వహణపై చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీలతో ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఆదేశించారు.

గుర్తు తెలియని మహిళ మృతి



నవతెలంగాణ-జవహర్‌నగర్

అంబేద్కర్ నగర్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్‌లోని అంబేద్కర్ నగర్‌లో వారం రోజులుగా గుర్తు తెలియని 50 ఏండ్ల మహిళ భిక్షాటన చేస్తూ ఉండేది. అనారోగ్యంతో సులభ్ కాంప్లెక్స్ సమీపంలో ఫిట్స్ వచ్చి మరణించి ఉండొచ్చని తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఆమె ఎరుపు రంగు జాకెట్టు, నలుపు రంగు చీర ధరించి ఉందన్నారు. వివరాలు తెలిసిన వారు 8712662102, 8712662097 సంప్రదించాలని కోరారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మీ నగర్, ఎస్వీ నగర్ కాలనీల్లో ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను, కాలనీల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మీనగర్, ఎస్వీ కాలనీల్లో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సింగిరెడ్డి సోమ శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి సోమశేఖర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, ప్రెసిడెంట్‌లో తదితరులున్నారు.

బీఆర్ఎస్‌కిలో చేరిన బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వలసలు భారీగా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామానికి చెందిన బీఎస్పీ పార్టీ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో అహ్మద్, సయ్యద్‌గౌస్, సయ్యద్ సత్తార్, సయ్యద్ దావుద్, సయ్యద్ యూసుఫ్, సయ్యద్ ఫాయ్యాజ్, అలీమ్ మరో 30మంది చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం పక్కా అని జోష్యం చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 28 . 2023 | www.navatelangana.com

మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17, 18వ వార్డులకు చెందిన యువకులు, మహిళలు 100 మంది శుక్రవారం బీఆర్ఎస్ మున్సిపల్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫేసు వాల్యూ లేదని వారు ఒక సమావేశం ఏర్పాటు చేస్తే కార్యకర్తలు రాలేని స్థితిలో పార్టీ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మూడో తరగతి కూడా చదువుకోలేదని దొంగ ఫ్లాట్లు అమ్ముకొని రేవంత్ రెడ్డి దగ్గర ఎమ్మెల్యే టికెట్ కొనుక్కుని వ్యక్తికి డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలోరాఘవేందర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,కౌన్సిలర్లు శివకుమార్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ తదితరులున్నారు.

ఎన్నికల నిర్వహణలో పొరపాట్లు జరగకుండా చూడాలి



- జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లా పరిధిలోని కార్వాన్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్ పుర అసెంబ్లీ నియోజకవర్గాల పీవో, ఏపీవోలకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి మీరే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పీవోలు, ఏపీవోలు నవంబర్ 29వ తేదీన డీఆర్సీలకు వచ్చి ఎన్నికల సామాగ్రి.. ఓటింగ్ యంత్రాలు, స్టేషనరీ పోస్టల్, బ్యాలెట్స్ అన్ని తీసుకొని జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు రోజు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు పోలింగ్ అధికారులు కూర్చోవడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించేటప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 50 ఓట్లు మాత్రమే వేయాలని, మాక్ పోలింగ్ ముగిసిన వెంటనే వాటిని తొలగించి అందరి ముందు సీలు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఏ సమస్య వచ్చినా నియమ నిబంధనల ప్రకారం మీరే నిర్ణయాలు తీసుకోని ఎన్నికలు నిర్వహించాలని, పీవోలకు స్టాట్యూటరీ అధికారాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న స్త్రీలకు ఇంటికి వెళ్లి వచ్చే అవకాశం ఈసీ కల్పించిందని, వారు పోలింగ్ డే ఉదయం ఐదు గంటలకల్లా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ అనుసంధానం ఉందని తెలిపారు. పీవోలకు ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాలు.. కట్టుదిట్టం



- ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధం
- జవహర్‌నగర్ సీఐ సీతారాం

నవతెలంగాణ-జవహర్‌నగర్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాలు కట్టుదిట్టం చేశామని, పాత నేరస్తులను ఇప్పటికే బైండోవర్ చేశామని, ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జవహర్‌నగర్ సీఐ సీతారాం అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సీఐ ఆదేశాల మేరకు ఎస్సైలు, సెంట్రల్ ఫోర్స్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆటుపోట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవేందర్ నగర్ ప్రాథమిక పాఠశాల, నోబుల్ స్కూల్ ఏకలవ్య పాఠశాల, దేవేందర్‌నగర్, గబ్బిలాలపేట్, వైఎస్ఆరనగర్, బీజేఆర్ నగర్, మల్లిఖార్జున్‌నగర్, సంతోష్‌నగర్, సుక్కమ్మకుంట, శ్రీరామనగర్, మార్వాడీలేన్, మల్కారం, డ్వాక్రాభవన్, ఆరుంధతీ నగర్, యాప్రాల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మణ్, అనిల్ కుమార్‌యాదవ్, అనీల్ కుమార్‌రెడ్డి, సెంట్రల్ ఫోర్స్ పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- కాంగ్రెస్ నాయకులు మచ్చలేనోళ్లు
- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- జంగన్న గెలుపు ఖాయం : ప్రభాకర్‌గౌడ్



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, అందరూ సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్‌ను గెలిపిద్దామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ..మల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. కార్యకర్తలు ఈ 30 రోజులు కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. సైనికుల్లా పనిచేసి వజ్రేష్‌ను గెలిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాఫీ కొట్టిందని విమర్శించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ హామీలు ఎక్కడా అమలు కాలేదని, దళితులకు డబుల్ బెడ్ రూం ఇవ్వలేదన్నారు. సీఎం దత్తత గ్రామం లక్ష్మాపూర్ లో రోడ్డొస్తే అక్కడ కుమ్మరి ఎల్లవ్వ లాంటి వాళ్లు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్లు లేరన్నారు. మల్లారెడ్డి హాస్పిటల్స్ కోసం ప్రభుత్వ దవాఖానాలు నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. శామీర్‌పేట చెరువు శిఖం భూమి కబ్జా చేసిన మల్లారెడ్డి.. దమ్ముంటే చర్చకు రావాలన్నారు. నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. జంగన్న గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందామని పేర్కొన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ శశికళ, యాదిరెడ్డి, నర్సింహరెడ్డి, యాదవ సంఘం నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో రాములు, ఎస్సీసెల్ అధ్యక్షుడు మల్లేష్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు సరిత, జిల్లా యూత్ అధ్యక్షుడు శశాంక్, మూడు చింతలపల్లి మండల కమిటీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, రాంచందర్, మహేందర్, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

'స్వీప్'పై అవగాహన

- ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా కార్యక్రమాలు
- 31,367 మంది విద్యార్థులతో ప్రతిజ్ఞ

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల దష్ట్యా మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాల పై పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు గురించి తెలియ జేశారు. జిల్లా వ్యాప్తంగా థర్డ్ జెండర్స్‌తో కుత్బుల్లా పూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీ, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీలో వారికి కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఓటు వేయడం, ఓటు ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్ర మాలు చేపట్టారు. మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గా ల్లోని జవహర్‌నగర్, కాప్రా సర్కిల్ పరిధిలో వికలాం గులకు ఓటు హక్కు వినియోగం, వారికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. జిల్లాలోని ఆయా మెడికల్, ఇంజినీరింగ్, డిగ్రీ, తదితర 55 కళాశాల ల్లో 18 ఏండ్లు నిండిన విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించి వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టారు. 31,367 మంది విద్యార్థు లతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 286 కాలనీ లు, బస్తీలు, ప్రజల సమూహం ఉన్న ప్రదేశాల్లో ఈవీఎ మ్, వీవీ ప్యాట్లతో కూడిన రెండు ఎల్‌ఈడీ వాహనాలతో ప్రజలకు ఓటు వేయడం.. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఇప్పటి వరకు వీవోలు, సీఎల్ఎఫ్‌లు, ఎస్ఎల్ఎఫ్‌లు, ఏఎల్ఎఫ్ సంఘాలతో 554 సమావేశాలు ఏర్పాటు చేసి కొత్త ఓటర్ల నమోదు, సవరణలతో పాటు ఎలాంటి ప్రలో భాలకు గురి కాకుండా ఓటు వేయడంపై మహిళల కు అవగాహన చేపట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు కొత్త ఓటరు నమోదు కోసం విద్యార్థులతో 98 అవగాహనా ర్యాలీలు చేపట్టారు. జిల్లాలో స్వీప్‌లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, ఇప్పటికే ఉన్న ఎపిక్ కార్డు నవీకరణ, దిద్దుబాటు, ఓటు ప్రాముఖ్యతపై ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ వారికి అవగాహన కల్పించారు.

జిల్లాలో స్వీప్‌లో భాగం గా 17 మార్నింగ్ వాకర్స్ పార్కుల్లో ఓటు వేయ డం, ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు. జిల్లాలోని మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఉన్న 1,36,255 మంది ట్యాక్స్ పేయర్స్, ఓటరు నమోదు, సవరణలపై ఎస్ఎంఎ స్‌ల ద్వారా సందేశాలు పంపించారు. మల్కాజిరి, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఉన్న ట్యాక్స్ పేయర్స్‌కు జీహెచ్ఎంసీ ద్వారా సందేశాలు పంపిం చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నివాస సంక్షేమ సంఘాలకు, కాలనీల్లో, బస్టాండ్లు, మాల్స్, థియేటర్, జనసమూహం ఉన్న ప్రదేశాల్లో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

జననాంగ క్యాన్సర్, కరోనరీ ఆర్టరీ వ్యాధికి ఏకకాల శస్త్రచికిత్స

- జయవంతంగా నిర్వహించిన కామినేని హాస్పిటల్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జననాంగ క్యాన్సర్, కరోనరీ ఆర్టరీ వ్యాధికి కామినేని హాస్పిటల్స్‌లోని సర్జన్లు ఏకకాలంలో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఒంగోలుకు చెందిన 56 ఏండ్ల రఘురామ్ (పేరు మార్చబడింది) ఒక ప్రత్యేకమైన వైద్యపరమైన సవాలుతో వచ్చారు. దీనికి వివిధ విభాగాల నుంచి నిపుణుల బందం ప్రయత్నాలు, సహకా రం అవసరమయ్యాయి. రాఘురావ్‌కు గజ్జల భాగానికి (గ్రోయిన్ నోడ్స్)కు వ్యాపించింది. గుండె ధమనుల స్టెనోసిస్‌తో కూడా బాధపడుతున్నాడు. ఇది సంప్రదాయ స్టెంట్ ప్లేస్‌మెంట్‌కు తగినది కాదు. రోగి, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించిన కామినేని హాస్పిటల్ మల్టీడిసిప్లినరీ స్పెషలిస్ట్‌ల బృందం, సర్జికల్ ఆంకాలజిస్టులు డాక్టర్ కష్ణ కిరణ్, డాక్టర్ రామచంద్ర, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాగర్ భుయార్, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ దేశముఖ్, డాక్టర్ సురేష్ ఎసంపల్లి, కార్డియాక్ అనస్థీట్, ఈ జననాంగ క్యాన్సర్, కరోనరీ ఆర్టరీ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. కామినేని హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కష్ణ కిరణ్ ఈ సంచలనాత్మక శస్త్రచికిత్స గురించి వివరించారు. "రఘురామ్ కేసు ఒక సవాలుగా ఉండింది. ఎందుకంటే అతనికి జననాంగ క్యాన్సర్, కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్నాయి. అలాంటి సంక్లిష్ట దష్టాంతాన్ని పరి ష్కరించడానికి సర్జికల్ ఆంకాలజీ, కార్డియాక్ టీమ్‌లు కలిసి పని చేయడం చాలా కీలకం. ఈ ఏక కాల శస్త్రచికిత్స విజయం మా హాస్పిటల్ అధునాతన సామర్థ్యాలను, సమగ్ర సంరక్షణను అందించడంలో మా వైద్య బందం అంకిత భావాన్ని చాటి చెప్పింది" అని అన్నారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాగర్ భుయార్ మాట్లాడుతూ "ఇలాంటి సంక్లిష్టమైన కేసులను పరిష్కరించడానికి జట్టు కషి, రోగి-కేంద్రీకత విధానం అవసరం. ఫలితం పట్ల మేం చాలా సంతోషిస్తున్నాం. రోగి, అతని కుటుంబం మాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు" అని తెలిపారు. స్వాభావిక సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, శస్త్రచికిత్స తర్వాత రోగి చాలా బాగా కోలుకున్నాడు. కేవలం ఐదు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com

IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE CITI CIVIL COURT AT : HYDERABAD
O.S.NO.5149 OF 2023

BETWEEN:
1.SUCHETA SANT, W/o.Sudhindra Bharat Sant, (D/o.Kamalakar Chitgopekar), A/a:57 Years, Occ:Pvt Service, R/o.Flat No.206, 3-5-797; Renuka Shakti Apts, Opp:Bharathiya Vidya Bhawan, Bhasheerbagh, Himayath nagar, Hyderabad.
.....Plaintiff

AND

1.The Tahsildar, Himayathnagar Mandal, Hyderabad
......D1

2.All Concerned
...Respondent.

To,
All Concerned

Whereas the above named plaintiffs filed the above suit to declare her as legal heir of Late Sudhindra Bharat Sant and the suit is posted to **20.11.2023** for your appearance at 10.30 A.M. for objections/claims if no objections are received on the said date ,the matter will be decided on merits.

(BY ORDER OF COURT)
M/s.K.Venugopala Chary, Advocates
O/o:Flat No.2, Block 4, HIG (OG), APHB, Baghlingampally, Hyderabad.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S. NO. 714 of 2023

Between: -
Mettu Sai Sanjay Reddy and another.
… Petitioners/Plaintiffs

And

The Thahsildar, Abdullapurmet Mandal, and All Concerned.
… Respondents/Defendants

The general public are hereby informed that the Petitioners / Plaintiffs are filed the above Suit for Declaration to Declare the Plaintiffs are legal heirs of Late. Mettu Kavitha @ Kavitha Reddy, W/o Mettu Shekhar Reddy, who was died on 01/11/2021, at her residence i.e, H. No. 1-94, Peepalpahad Village, Choutuppal Mandal, Yadagiri Bhuvanagiri, District, Telangana State – 508 252, due to ill health.

All that the Open Land bearing Plot No. 420 (Southern Part), in Survey Nos. 398 and 399 admeasuring 150-00 sq. yards or equivalent to 125.41 Sq. meters, situated at Pasumamla Village, Previously under Hayathnagar Revenue Mandal, (Presently Abdullapurmet Revenue Mandal) Ranga Reddy District, Previously under Pasumamla Grampanchayath Presently under Pedda Amberpet Nagara panchayath, bounded by :
North: Plot No. 402 (Northern Part), **South** : Plot No. 403,
East : 25 Feet Wide Road,
West : Plot No. 411.

And the said Suit stands posted to 15/11/2023. If anybody has got any interest or objection for Declare the Plaintiffs are legal heirs of Late. Mettu Kavitha @ Kavitha Reddy, W/o Mettu Shekhar Reddy, shall appear before the above said court on **15/11/2023. At 10:30 AM** either in person or through an Advocate, if you fail to be appear or represented by your advocate on the said Date and time and the matter will be decided in your absence as per law.

(By Order of the court)
P. MALLIKARJN
SHANKAR AMBATI
Advocates
Hyderabad - 70

PUBLIC NOTICE

It is hereby informed that our client G. Srikanth, R/o Hyderabad has entered into Development Agreement GPA.

All that the House Bearing No. 33-4/1A (Old No. 3-4/1) admeasuring 170.00 Sq. Yards or 142.80 Sq. Mts. with A.C.C plinth area of 132 Sq.Ft., situated at RAMAKRISHNAPURAM, MALKAJGIRI, within the limits of the Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Circle and Mandal, Medchal-Malkajgiri District and bounded as follows :
NORTH BY : NEIGHBOURS PROPERTY (PLOT NO. 22)
SOUTH BY : 30' WIDE ROAD
EAST BY : NEIGHBOURS PROPERTY (PLOT NO.20)
WEST BY : 25' ROAD
SMT. AFSHAN KHAN, D/O. ASADULLA KHAN, OCC : HOUSEWIFE, R/O FLAT NO.403, 4TH FLOOR, PIONEER PLAZA, SATYA COLONY, HYDERABAD, TELANGANA-500008
and has paid substantial sale consideration amount.

If any Banks, Financial Institutions, persons, Private sectors has got any objection against the said transaction they may put forth their objections before the undersigned along with the documentary proof within 3 days from the date of publication of this notice. If objections are not received, our clients will finalize the deal and the objections raised there after will not be entertained.

D. VISHAL ANAND
P.V. SHARADENDU SAGAR
ADVOCATES
O/a. #2-2-147/A, First Floor Above UCO Bank, M.G.Road Secunderabad-3
(M) 9246102037

BEFORE THE II ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD
O.S. No. 180 of 2020

Between:
M. Padmavathi and others
.....Plaintiffs

And

C. Laxmi Kanth C Seth and others
...Defendants

Defendant No.1, 3, 4, 6 & 7:
1.C. Laxmikanth C Sheth, S/o. Chimanlal J Sheth, aged about 59 years, occupation: business, resident of Flat No. 106, Kabra Complex, 61 M.G. Road, Secunderabad.
3. Ishrath Jahan, W/o. Meeraj Ahmed Mohammed R/o. H. No. 16-9-407/7/6, Waheed Nagar, Old Malakpet, Hyderaabd.
4. Meraj Ahmed Mahammed, S/o. Mohd. Shabbir, R/o. 16-9-407/7/6, Waheed nagar, Old Malakpet. Hyderabad
6. Zareena Begum, W/o. Abdul Hafeez, 36 years, R/o. House no. 18-12-418/A/317, Hafez Baba Nagar, Chandrayangutta, Hyderabad. Adhhar no. 7211 6446 9045.
7. Mohd Faheem, S/o. Mohd. Abbas, aged 46 years, Resident of 18-12-418/g/2, Hafez Baba Nagar, Chandrayangutta, Hyderabad.

You may please take notice that the above O.S. No. 180 /2020 is filed against you for the Declaraton, Delivery of possession and Cancellation of Sale Deeds. The above Case is posted to 7-11-2023 for you appearance. You here by informed by the order of the court to attend before the above court on **7-11-2023 at 10.30 a.m.** to submit your version regarding the case filed against you. If you fail to attend on the said date, the Hon'ble Tribunal may hear the petitioner and may pass the orders on merit.

(BY THE ORDER OF THE COURT)
Kota Sameer Kumar (5913)
Advocate
1-9-34/4/A/2, Near E Seva, Beside Sree J.V. High School, Ram Nagar, Hyderabad
Ph.9849120443
E-Mail: kotsamadv@yahoo.com

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1647 OF 2019

BETWEEN:
Union Bank of India.
No.13-6-434/C/139/1, Maruti Nagar Mehidipatnam Ring Road, Hyderabad
....PLAINTIFF.

VS.

Mr.P.Ramesh S/o Papaiah
....DEFENDANT

To
Mr.P.Ramesh S/o Papaiah
Major, R/o Plot No.42, Beside Old Post Office, Pillar No. 143, Attapur, Hyderguda, Hyderabad - 500048.
....DEFENDANT

Please note that the above case is filed against you for recovery of money sum of Rs.6,85,102-50 p.s.,/- (Rupees Six Lakhs Eighty Five Thousand One Hundred Two and Fifty Paise Only) plus interest. The case is posted to 31.10.2023 for your appearance. You are directed to appear on **31.10.2023 at 10.30 AM** before the said court either in person or through Advocate. If you are failed to appear the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
R.V.SUBBA RAO, ADVOCATE
No. F-132, 1st Floor, Down town Mall, Lakdikapool, HYDERABAD 500004
COUNSEL FOR PLAINTIFF
Ph:9246501145
email: srinadhar@gmail.com

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O. S. NO. 4916 OF 2023

BETWEEN:
1. SRI. CHIRLA SATISH KUMAR, S/o. Late Chirla Buchi Reddy, aged about 65 years, Occ: Retired, R/o.H.No.16-11-780, Moosarambagh, Hyderabad-500036.
2. SMT. GANTI SATYAVATI, W/o. Sri. Ganti Marthanda Krishna, D/o. Late Chirla Buchi Reddy, age about 69 years, Occ: House Wife, R/o. Block-H, Flat No. 1702, Aparna Serene Park, Masjid Banda Road, Kondapur, Hyderabad-500084.
3. SRI. CHIRLA SUBHASH, S/o. Late Chirla Buchi Reddy, aged about 70 years, Occ: Retired, R/o. 16-11-405/2 & 3, Flat No.203, Sri Satya Sai Sivarama Hights, SBI Officers Colony, Moosarambagh, Hyderabad-500036.
.....PLAINTIFFS

VERSUS

1. The Sub-Registrar, Sangareddy (RO) Door No:4-8, 38/A&B, Manjeera Nagar, Sangareddy, Telangana 502001.
2. All concerned / Public at large.
.....DEFENDANTS

Whereas the above suit is filed by the Plaintiffs seeking to declare them as the legal heirs of late Chirla Buchayamma, W/o late Chirla Buchi Reddy who resided at H.No.16-11-780, Moosarambagh, Hyderabad. Whereas the **10th day of November 2023** has been fixed for appearance of any person having objection in that regard. Notice is hereby given that all concerned shall appear before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad on the said date at 10:30 AM and submit their objections if any, failing which, the above suit will be heard and decided in their absence.

By Order of the Hon'ble Court.
C.V.S.S. Sarma
Advocate
COUNSEL FOR PETITIONERS
Flat No.101, 2nd Floor, Lakshmi Residency, 1-1-364/60&61, Jawaharnagar, Hyderabad-500020
Cell: 9392464292
email: cvsssarma@gmail.com

IN THE HIGH COURT OF JUDICATURE FOR STATE OF TELANGANA AT HYDERABAD
W.P. No.23681 OF 2023

Between:
M/s. Indian Overseas Bank, Banjara Hills Branch ...**Petitioner**

AND

The Principal Secretary Revenue-Excise, Secretariat, Govt of Telangana and 4 others. ...**Respondents**

To:
Mr. Nenavath Ravi Kumar, S/o. NenavathKudya,
16-11-16/J/1, Saleem Nagar, Malakpet, Amberpet, Hyderabad-500036
(5th Respondent in the above WP)

Take notice that the above WP is filed challenging the Orders passed by the Dy Commissioner, Proh.& Excise, Ranga Reddy Division, in his Proc. Cr. No. A2/154/2022/DCRR, Dt. 12/08/2022 confiscating the Maruthi Swift Dzire vehicle bearing No. TS 11UB 7782. The above matter came up for hearing on 11-09-2023 for appearance of 5th Respondent and the Hon'ble Court was pleased order notice to you through paper publication.

Be present in the above said Court on **06-11-2023 at 10-30 AM** before the Hon'ble High Court, failing which the matter will be decided in your absence.

Sd/ CH.Samson Babu, Counsel for Petitioner
Off: # 21, II Floor, Victoria Chambers, J.N.Road, Abids, Hyderabad-500001.

NOTICE
IN THE COURT OF THE FAMILY JUDGE: R.R.DISTRICT AT L.B.NAGAR
G.W.O.P.No. 58 OF 2022

Between:-
Matta Pentamma, W/o. M.Ramulu aged about 62 years, Occ : Housewife, R/o. 1-98, Mugdhumpalli, Nalgonda District Presently residing at H.No.3-13-158, Rajiv Gandhinagar, Chintalkunta, LB Nagar, RR District.
.....Petitioner

And

All concerned
.....Respondent

To,
All concerned
......Respondent

Please take notice that the above named Petitioner has filed the above case under section 10 & 7 R/w. section 25 of Guardian and Wards. act, 1890 to appoint the petitioner as Guardians of Cherukuri Jayson aged about 16 years and Cherukuri Amulya aged about 15 years who are grandson and grand daughter of petitioner and also give custody of child and same is posted to 13-11-2023 for objections of the Respondent. If any person or persons have any objection to appoint the petitioner as guardian of minor grandson and granddaughter may appear before the above mentioned court on **13-11-2023 at 10:30 AM.** through person or their advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

(BY ORDER OF THE COURT)
P. KAMALAKAR,
B.MADHUSUDHAN RAO
K.VIRILA REDDY
Advocates.
1-1-475/2/1, Gandhinagar, New Bakaram, Hyderabad.
CELL No.98850-43415

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: SIDDIPET
H.M.O.P: 212 OF 2019

BETWEEN:
CHINTHALA ALIES KASA MADHAVI
……PETITIONER

AND

CHINTHALA RANJITH REDDY
...RESPONDENT

NOTICE

Please take notice that the above said Hon"ble court as directed to issue notice to you to appear before said Hon"ble court H.M.O.P: 212 of 2019.Hence be presented before the said Hon"ble court on 30-10-2023, in person or to your counsel/advocate by 10.30 a.m without fail.

(By order of the hon"ble court)
DEVUNOORI RAVINDER
ADVOCATE,
H:NO: 9-3-132/2, MOHINPURA
SIDDIPET, PINCODE:502103,
9849153868

PUBLIC NOTICE

The general public hereby informed that of **SHAIK MUSA S/O.ABDUL MATHEEN** aged about 25 years, Occ: Business, R/o. House.No.5-29/1/1, Sai Baba Temple, Medchal Village, Medchal Mandal & Municipality, Medchal-Malkajgiri Dist., **AND DATARUPALLY DIVYA D/O.LATE.DATARUPALLY VEERA SWAMY W/O. SHAIK MUSA** aged about 21 years, Occ.House Wife, R/o. No.3-26/1, Indra Nagar Colony, Medchal Village, Medchal Mandal & Municipality, Medchal-Malkajgiri Dist., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SHAIK MUSA S/O.ABDUL MATHEEN & DATARUPALLY DIVYA D/O.LATE.DATARUPALLY VEERA SWAMY W/O. SHAIK MUSA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of all that the Plot No.75/Part (West Side Portion), admeasuring 100.00 Sq.Yds., in Sy.No. 337, 337/A & 337/B situated at Athvelly Village, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by:-
NORTH : 20' Wide Road
SOUTH : Plot No. 98
EAST : Plot No.75/Part
WEST : Plot No.74

By
R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email :
Venkateshwarraoadv@gmail.com

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
I.A.NO 356 OF 2020
IN
O.S.NO 1998 OF 2022
AND ALSO IN THE MAIN SUIT O.S. NO. 1998 OF 2022

BETWEEN :-
SMT. T. KIRANMAI
....PETITIONER/PLAINTIFF

AND

SRI K. VIJAY KUMAR & OTHERS
...RESPONDENTS/DEFENDANTS

To.
1.SMT JAYANTHI VENKATESH ANTHATI D/O SRI VENKATESH ANTHATI, AGED ABOUT 29 YEARS, OCC: PVT. EMPLOYEE, R/O H.NO.5-5-694, PLOT NO.50/A ROAD NO.2, J.P.HOMES, ABYUDAYA NAGAR NEAR VISHNU THEATRE, CHINTHALKINTA L.B.NAGAR. R.R.DISTRICT.
2.GOUDA SANGAM @ GEETHA PARISHRAMIKA SAHAKARA SANGAM. REP.BY. D.SRINIVAS GOUD S/O BIKASHAPATHI GOUD, AGED ABOUT 41 YEARS OCC BUSINESS, R/O.1-24, PARVATHAPUR VILLAGE, PEERJADIGUDA MUNCIPALITY, MEDIPALLY MANDAL, MEDCHAL DISTRICT.
3. SMT.K.JAYA SHREE, W/O K.UDAY KANTH, D/O.G. DAYANAND, AGED ABOUT 32 YEARS, OCC: ADVOCATE, R/O, PLOT NO.310, PPR LAKEVIEW RESIDENCY PEOPLE HOSPITAL LANE, KUKATPALLY, HYDERABAD
4.NIMMAGUDEM ARAVIND KUMAR GOUD. S/O LATE. ASHOK GOUD, AGED ABOUT 23 YEARS, OCC: PVT EMPLOYEE, R/O.H.NO.4-61/1, GANDHI NAGAR, PARVATHAPUR VILLAGE MEDIPALLY MANDAL MEDCHALMALKAJGIRIDIST 600098
7.SRI.P SUDHARSHAN, S/O SRIP NARSIMHA, AGED ABOUT 40 YEARS, OCC: BUSINESS, R/O. H.NO.2- 26/1,KACHIVANISINGARAM VILLAGE GHATKESAR MANDAL MEDCHAL-MALKAJGIRI DISTRICT,
8. SRI THADISINA RAJNEESH REDDY S/D.T.VENKAT REDDY. AGED ABOUT 36 YEARS, OCC BUSINESS, H.NO.2-1-8/1, SARASWATHI NAGAR COLONY, UPPAL, MEDCHAL, MALKAJGIRI DISTRICT.
...RESPONDENT NOS,2,3 AND 5 TO 8 DEFENDANT NOS. 2,3AND 5TO 8

Please take notice that the Petitioner/Plaintiff filed the above Petition and suit i.e. I.A No.356 OF 2020 in O.S.NO. 1998 of 2022 filed U/O 39 Rule 1 and 2 of C.P.C. OS.NO 1998 of 2022 for Perpetual Injunction on the file of Hon'ble II Addi Senior Civil Judge, Medchal-Malkajgiri District: At Malkajgiri against above mentioned RESPONDENT NOS 2, 3 and 5 to 8 / DEFENDANT NOS.2, 3 and 5 to 8 in the above said suit. The said I.A No. 356 of 2020 and OS NO 1998 of 2022 is posted on 23-11- 2023 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10:30 AM. otherwise you will be set exparte on the said day and the same will be decided on merits.

By Order of the Court
V. SRINIVAS
Y. BHASKER
Advocates
Res: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34
Ph.no. 9848996008

బూత్ కమిటీ సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ శ్రీ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం శక్తి కేంద్ర ఇంచార్జిల బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్ణాటక శాసన సభ్యులు మునిరత్నం నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. రెట్టింపు అభివృద్ధి చేస్తా

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - నాగోల్

బీఆర్ఎస్ పార్టీని మరోసారి బలపరుస్తూ తనను ఆశీర్వదించాలని, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని నాగోలు డివిజన్ జైపూర్ కాలనీలో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రం దగ్గర ఉన్న హనుమాన్ దేవాలయంలో శుక్రవారం సుధీర్ రెడ్డి తన సతీమణి కమల సుధీర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేసి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను కొంత మేరకు నెరవేర్చినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము





చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాలు సైతం తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటూ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని గుర్తుచేశారు.

ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు. మరోమారు కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరాపు దయనంద్ గుప్తా, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు ప్రమీల, సీతారాములు గౌడ్, ఆజాద్, నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు ,కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు'

నవతెలంగాణ - హయత్ నగర్

బీఆర్ఎస్ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్ అన్నారు. హయత్ నగర్ సీపీఐ మండల పార్టీ కార్యాలయంలో ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోలోజు లక్ష్మణాచారి అధ్యక్షతన శుక్రవారం జరిగిన రంగారెడ్డి జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అక్టోబర్ 29, 30 తేదీలలో హిమాయత్ నగర్‌లోని తెరాపంత్ భవన్‌లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని, నిరుద్యోగ హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. పేపర్ లీకేజీ, లిక్కర్ మాఫియా, మహిళలకు రక్షణ కల్పించలేని, విద్యార్థుల భవిష్యత్‌ను తాకట్టు పెట్టిన, నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న, రాష్ట్రంలో మత్తు పదార్థాలను కట్టడి చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించుదామనే నినాదంతో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువజన లోకాన్ని చైతన్యపరుస్తామని వివరించారు. 6,753 కోట్ల విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతన బకాయిలను విడుదల చేయకుండా సీఎం అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి రూ.3,116 ఇవ్వకుండా యువతను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోటీ పరీక్షల ఉతీర్ణతా అభ్యర్థులకు నియామక పత్రాల అంశంలో జాప్యం చేస్తున్నారని, విద్య, వైద్యం, ఉపాధి హక్కులు పౌరులకు పూర్తి స్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మాటల గారడీ పట్ల తెలంగాణ యువత జాగరూకతతో ఉండాలని సూచించారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మైలారం కిషోర్, జిల్లా నాయకులు జెట్టి శ్రీనివాస్, దేవేందర్, శ్రీకాంత్, వెంకటేష్, అశోక్, వెంకటేష్, ఉపేందర్, కొత్త హరీష్ తదితరులు పాల్గొన్నారు.





సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్ పేట్

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ పరిధిలో ఉన్న ద్వారక హిల్స్, మాతృశ్రీ కాలనీలలో శుక్రవారం మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్ని ప్రజా సమస్యలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్లగుడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్లిష్టమైన వ్యాధికి ఏకకాలంలో చికిత్స

కామినేని వైద్యులు



నవతెలంగాణ - హయత్ నగర్

జననాంగ కాన్సర్, కరోనరీ ఆర్టరీ వ్యాధికి సంక్లిష్ట ఏకకాల శస్త్ర చికిత్సను విజయవంతం చేశామని ఎల్బీనగర్ కామినేని వైద్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పలువురు డాక్టర్లు మాట్లాడుతూ ఒంగోలుకు చెందిన 56 ఏండ్ల వ్యక్తి ఒక ప్రత్యేకమైన వైద్య పరమైన సవాలుతో హాస్పిటల్‌కు వచ్చాడని చెప్పారు. పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక అతనికి జననాంగ అల్సర్ , రెండు నెలల చరిత్రను బట్టి అతనికి క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారణ అయిందన్నారు.ఇది గజ్జల భాగానికి(గ్రోఇన్ నోడ్స్) వ్యాపించిందన్నారు. తద్వారా ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయని వివరించారు. అంతేకాదు రోగి దీర్ఘకాలిక మధుమేహ వ్యాధి గ్రస్తుడు, రెండు గుండె ధమనుల యొక్క క్లిష్టమైన స్టినోసిస్‌తో కూడా బాధపతున్నాడని వెల్లడించారు. ఇది సాంప్రదాయ స్టెంట్ ప్లేస్మెంట్ కు తగినది కాదన్నారు. తదనంతరం రోగి కుటుంబ సభ్యులకు ఈ రోగాలపై కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. సర్జికల్ అంకాలజిస్టులు డాక్టర్లు కృష్ణ, కిరణ్, రామచంద్ర, సాగర్ భూయర్, రాజేష్ దేశముఖ్, సురేష్ ఎసం పల్లిలు కలిసి జననాంగ క్యాన్సర్, కరోనరీ అర్థరీ సర్జరీని విజయవంతం చేశారని వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com

ఇంటింటి ప్రచారం ప్రారంభించిన శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం సొంత గ్రామం నాదర్ గుల్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక నిర్వహించారు. తర్వాత తల్లీదండ్రుల ఆశీస్సులు తీసుకొని, ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, సహకార సంఘం బ్యాంకు మాజీ చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, మహిళా మోర్చా నాయకురాళ్లు, స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వజనుల సంక్షేమమే సబితమ్మ లక్ష్యం



- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

సర్వజనుల సంక్షేమమే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లక్ష్యం అని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఆర్కేపురం డివిజన్లోని మార్గదర్శి కాలనీ, సిరి నగర్, వాస్తు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలిపారని చెప్పారు. రైతుబంధు, దళిత బంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని మరో సారి గెలిపించుకుందామని అన్నారు. అనంతరం ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్, సాజీద్, శేఖర్, జాహీద్, జగన్, శ్రీరాములు, బాలు శ్రీ, రమేష్, శ్రీమన్నారాయణ, లిక్కి ఊర్మిళ రెడ్డి, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు

నవతెలంగాణ - సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ దుర్గా భవానీ నగర్ కాలనీలో దుర్గా మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 11 రోజులు పూజలు అందుకున్న అమ్మవారికి గురువారం రాత్రి భారీ ఊరేగింపు చేసిన అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం ఈ ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్, రామ్ రెడ్డి, బద్రి రెడ్డి, ఎల్ ఎన్ రెడ్డి, రాజేందర్ గౌడ్, చైర్మన్ మురళీధర్ రెడ్డి, న్యమాల వెంకటయ్య, వేణుగోపాల్ రెడ్డి, అనిల్, డాక్టర్ రంగారెడ్డి, ప్రభాకర్ గౌడ్, శంకర్ ప్రధాన అర్చకులు భారత్ శర్మ, రత్నమాచారి, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మను గెలిపించండి : అర్కల కామేష్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి..మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెలగూడలో కారు గుర్తుకు ఓటు వేసి, సబితమ్మను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఎవరూ ఊహించని విధంగా వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి.. మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో హై టెక్ సిటీగా తీర్చిదిద్దిన ఘనత సబితా ఇంద్రారెడ్డికే దక్కిందన్నారు. ఒక వైపు ఐటీ కంపెనీలు, మరో వైపు మెడికల్ కాలేజీతో పాటు మరెన్నో విద్యా సంస్థలు నెలకొల్పిన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని కొనియాడారు. అందుకే ఇంత అభివృద్ధి చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు గజ్జల రామచందర్, గౌరి శంకర్, బీఆర్ఎస్ నాయకులు దీప్ లాల్ చౌహన్, యాదగిరి, వంటేరు నర్సింహారెడ్డి, యువజన నాయకులు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

కొత్త మనోహర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిన నేత కొత్త మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి 60 గజాల నివాస స్థలం, నిరుపేద కుటుంబానికి పెళ్ళి బహుమానాలు (నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు పూస్తే మెట్టెలు, ఇంటి సామగ్రి, టీవీ, ఫ్రిజ్, అల్మారి, మంచము ఇతరములు), నియోజకవర్గంలో ఇప్పటి వరుకు 3వేల కుటుంబాలకు 60 గజాల నివాస స్థలం కేఎంఆర్ ట్రస్ట్ ద్వారా పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో



మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం, ప్రయివేట్ స్కూళ్లకు ధీటుగా ఉచిత నోట్ పుస్తకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్నీ వేళలా అందుబాటులో ఉండి, గుడ్ మార్నింగ్ మహేశ్వరం పేరుతో మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి రోజు పర్యటించి..ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేఎంఆర్ అనుచరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్కడ నిర్లక్ష్యం చేయొద్దు

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్

నవతెలంగాణ - ధూల్ పేట్

ఉస్మానియా ఆసుపత్రిలో ఎక్కడ నిర్లక్ష్యం చేయొద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి ఆర్ఎంఓ అధికారులతో కలిసి పాత భవనం పార్కింగ్ ప్రాంతాన్ని, లివర్ కేర్ విభాగం, వంటగది పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. తర్వాత వంటగదిలో ఈ మధ్య కాలంలో తెచ్చిన వంట సామగ్రి, పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనులు, సెక్యూరిటీ, శానిటేషన్, వంటగది, వాషింగ్ పనితీరును కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సెక్యూరిటీ వారి పొజిషన్లో వారు పని చేయాలని సూచించారు. పార్కింగ్‌కు అంతరాయం కాకుండా, రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రి అంతర్గత ప్రాంతాలు, ప్రాంగాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. విధి నిర్వహణలో రోగులపట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదన్నారు.



ఎల్బీనగర్‌లో విఫలమైన ప్రతి పక్షాలు



- ప్రజలకు అందుబాటులో లేని రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజక వర్గంలో ప్రతి పక్షాలు విఫలమయ్యాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో ప్రతిపక్షాలు ఇంత వరకూ అభ్యర్థిని ప్రకటించకపోవడం ఆ పార్టీల దివాలా కొరతనానికి నిదర్శనమని తెలిపారు. 2018 ఎన్నికల్లో మాల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించిన రేవంత్ రెడ్డి.. ఎల్బీనగర్‌లో కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ సభ్యునిగా ప్రజల కష్టాల్లో పాలుపంచుకోకుండా ముఖం చాటేశారని ఆరోపించారు. కరోనా మొదటి, రెండో దశలో ఎక్కడ కూడా ఎంపీగా ఉండి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారన్నారు. వరదలు వచ్చిన సమయంలో ప్రజల ఇండ్లు మునిగి అవస్థలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని దెప్పిపొడిచారు.

కష్టాల్లో పాలుపంచుకుంటూ.. నిత్యం అందుబాటులోనే ఉంటున్నా..

ఎమ్మెల్యేగా ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. కరోనా సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు కావాల్సిన అంబులెన్స్ ఏర్పాటు, శానిటైజర్, భోజనాల పంపిణీ చేస్తూ అండగా నిలిచారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఎంపీగా ఉండి ఎల్బీనగర్‌లో ఒక్కరోజు కూడా ప్రజల కష్టాల్లో పాలుపంచుకోలేదన్నారు. స్థానికేతర్లకు అవకాశం ఇస్తే ఇదేవిధంగా ఉంటుందని విమర్శించారు. మళ్లీ ఇలాంటి వాళ్లకు అవకాశం ఇవ్వద్దని ఎల్బీనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతనంటూ వచ్చి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి ప్రశ్నించే గొంతులకు అందుబాటులో లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఇంకా ఎల్బీనగర్‌లో బ్రిడ్జి కుంగిన ప్రదేశంలో పర్యటించలేదని, అదేవిధంగా గాయాలైన వారిని కూడా పరామర్శించలేదని గుర్తు చేశారు. గెలిచిన ప్రాంతం నుండి అక్కడ పోటీ చేయకుండా మరో ప్రాంతాలకు తరలిరావడం శోచనీయమన్నారు. ఎల్బీనగర్ ప్రజలు ఆలోచన చేయాలని ఎమ్మెల్యే కోరారు. స్థానికంగా ఉండే వారికే అవకాశం కల్పించాలని కోరారు. స్థానికేతరులను ఎల్బీనగర్ ప్రజలు తరిమికొట్టాలని సూచించారు. ఎల్బీనగర్‌కు గెస్ట్ ఆర్టిస్టులు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్లమెంటు సభ్యునిగా రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గానికి వచ్చే ఐదు కోట్లతో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని ఆరోపించారు. ప్రజల కష్టాలను పట్టించుకోని రేవంత్ రెడ్డి ఓటుకు నోటుకు దొరికిపోయిన దొంగ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అలాంటి వ్యక్తికి రాష్ట్ర పగ్గాలను ఇచ్చిందని విమర్శించారు.

ఎల్బీనగర్ ప్రజలు చైతన్యవంతులు..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ దగా, మోసం చేస్తుందని, ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎల్బీనగర్ ప్రజలు చైతన్యవంతులని, ఆలోచించి ప్రజా తీర్పు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా తిరిగి గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు ఎల్బీనగర్‌లో ఎక్కడ అభివృద్ధి ఆగిపోయిందో చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులు వ్యక్తిగతంగా నిందలు మోపుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఎల్బీనగర్‌లో 82 కిలోమీటర్ల పైపులైను వేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ లో, టిమ్స్ హాస్పిటల్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో రూ.3700 కోట్లతో అభివృద్ధి పనులు ఎల్బీనగర్‌లో జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అదేవిధంగా మూడోసారి తనను ఎమ్మెల్యేగా ఎల్బీనగర్ ప్రజలు గెలిపించాలని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రమైన శ్రీనివాసరావు, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మధు గౌడ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ బీఆర్ఎస్



నవతెలంగాణ - హయత్‌నగర్

హయత్ నగర్ నియోజకవర్గ పరిధి మన్సూరాబాద్ డివిజన్‌లోని లెక్చరర్స్ కాలనీలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలా సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గడప గడపకూ చేరవేయాలని కార్యకర్తలను కోరారు. సుధీర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ గెలిపించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, కృష్ణకుమారి, శ్యామల, నవ్య సుజాత, రజిత, కవిత, సింధూజ, శ్రీదేవి, అర్చన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు : సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలో నివాసం ఉండే 25 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద బతుకులకు బాసటగా సీఎం కేసీఆర్ ఉన్నారన్నారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్, ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు వివరించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, నాయకులు గుండు కోట రాము, ఇరగోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు



- మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంక్షేమం, అభివృద్ధిని కోరుతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్‌రెడ్డి బ్రదర్స్‌కు పదవని, కాంగ్రెస్ పార్టీ మాటలు ఎక్కువ చెబుతూ పనులేమో తక్కువ చేస్తుందన్నారు. ఇంకా చెప్పాలంటే గ్రూపు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కర్నాటకలో అక్రమంగా ఉన్న డబ్బుతో మనుషులను కొనవచ్చును గానీ, తెలంగాణ ఆత్మగౌరాన్ని కొనలేరని హెచ్చరించారు. పదవీపై ప్రేమ తప్ప.. ప్రజలపై లేదన్నారు. సీఎం కేసీఆర్‌కు కేవలం అభివృద్ధి కోసం ఆలోచించే గుణం, పనితనం తప్ప పగతనం లేదని గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ఓటర్లు సోషల్ మీడియాను నమ్మవద్దని కోరారు. కేవలం అభివృద్ధిని చూసి నమ్మాలని ప్రజలకు సూచించారు. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కేసీఆర్‌దే అని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి లాంటి నాయకుడు ఈ నియోజకవర్గంలో నాయకత్వం వహిస్తే.. అభివృద్ధికి ఇలాంటి ఆటంకం ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, క్యామ మల్లేష్, నోముల కృష్ణ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆ పార్టీ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా జల్ పల్లి మున్సిపాలిటీకి వందల కోట్ల నిధులు తీసుకొచ్చి, గ్రామ గ్రామాన అభివృద్ధి చేసిన ఘనత మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

మేయర్‌కు ఆహ్వానం తెలిపిన కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని శుక్రవారం 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, స్థానిక డివిజన్ వాసులు, సీనియర్ నాయకులు సుబ్బారావు కలిశారు. ఈ సందర్భంగా తమ డివిజన్ పరిధిలోని పలు కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, రాజ్మోహన్ రెడ్డి, 17వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రవీంద్రబాబు, సభ్యులు రమణ, కృష్ణంరాజు, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి మంచి స్పందన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఆల్వాల్‌లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడప గడప కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింద న్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం చేస్తానని, అల్వాల్ డివిజన్ స్థితి గతులను మారుస్తానని కార్పొరేటర్ హామీనిచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మేనిఫెస్టో లో ప్రకటిం చినవన్ని అమలు చేస్తామని, అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్ రాజు, సత్యనారాయణ, కృష్ణవేణి, నంది నిర్మల రెడ్డి, వీణ, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక అటు పోట్లు ఎదుర్కొని రాష్ట్రన్ని సాధించామని తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలైంది ని, నీళ్లు, నిధుల, నియామకాలు దొరలచేతిలోకి వెళ్లిపోయాయని నియోజకవర్గ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ప్రభుత్వంను నమ్ముకుంటే ఏమి మిగిలిందని అన్నారు. రాష్ట్రం కోసం జైలు జీవితం గడిపమని,ఎన్నో పోలీసు కేసులు ఎదుర్కొంటున్నమని అన్నారు. కనీసం ప్రభుత్వ పథకాలకు కూడా నోచుకోలేదు, నామినేటెడ్ పదవులకు నోచుకోలేదు అని అన్నారు. నియోజకవర్గం లో ప్రభుత్వం ఏనాడు మమ్ములను గుర్తి చలేదని, ధర్నాలకు, పికెటింగులకు నాయకులు వాదుకున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిపిస్టోలో ఉద్యమకారులను మరిచిందని అన్నారు టీఆరెస్ నుండి బీఆర్ ఎస్ గా మారినప్పటి నుండి ప్రభుత్వ వైఫల్యం మొదలైందన్నారు.కాంగ్రెస్ ఉద్యమ కారులకు ఇంటి స్థలం ఇస్తామని తమ మేనిపిస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఉద్యమ కారులందరు కాంగ్రెస్ నుబలపరుస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మైనంపల్లి హన్మంతరావు గెలుపుకు కృషి చేసి బీఆర్ఎస్‌ను ఒడిస్తామని అన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లో ఉద్యమకారులు రఘు యాదవ్, సంతోష్ రాందాస్‌తో పాటు పలువురు ఉద్యమకారులు విలేకరుల సమావేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొలుముల లక్ష్మణరావు,నహీం ఖాన్, గ్యార ప్రవీణ్, ములుగు శ్రీనివాస్, పార్థసారథి, అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సంద్ర సునీల్



నవతెలంగాణ-బాలానగర్

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో రెండో విడత ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి బాలానగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన సంద్ర సునీల్ కుమార్‌ను ధర్మ సమాజ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. ఈ సందర్భంగా సంద్ర సునీల్ కుమార్ మాట్లాడుతూ 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నికల ధర్మ యుద్ధంలో తనని భాగస్వామ్యం చేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ పార్టీ ఆశయాలను గడపగడపకు ప్రచారం చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను చైతన్య పరుస్తానని వాగ్దానం చేస్తున్నానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా ప్రజల వద్దకు వెళ్ళి గతంలో ఏనాయకుడు చేయని పనులపై దృష్టి సారించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అవినీతి పాలనపై సమర శంఖం పూరిద్దాం



- **టీడీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన అవలంబిస్తున్న అవినీతి పాలనపై సమర శంఖం పూరించే సమయం ఆసన్నమైనదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చింతల్ డివిజన్ చింతల్ ప్రాంతంలో గల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన 50 మంది మహిళలు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీలే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను తెలంగాణ రాష్ట్రంలో విజయతీరాలకు చేర్చుతాయని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అవినీతి పాలనను ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతులను చేయాలని అది ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అన్నారు . రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా కృషి చేసి పని చేస్తే ఇటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు లాల్ మొహమ్మద్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్(ఏ) బ్లాక్ మహిళా ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి, పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్ట్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బైక్ దొంగతనాలు చేస్తూ, పలు పాత కేసులలో ఉన్న ఓ నిందితుడిని కుషాయిగూడ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని తన కార్యాలయంలో సంబంధించిన వివరాల ను వెల్లడించారు. ఈ నెల 26 వ తేదీన 11.00 గంటలకు తాళ్లూరి నుండి ఒక వ్యక్తి హెల్మెట్, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా ఇసిఐఎల్‌కి వచ్చాడు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లయ్య, హెూం గార్డులు సుదర్శన్, కృష్ణల వాహన తనిఖీలో భాగంగా నిందితుడు వాహనాన్ని అనుమానంతో ఆపి విచారించారు. బైక్ రైడర్ వారం రోజుల క్రితం నాగారం టి జంక్షన్ సమీపంలో ఓ వాహనాన్ని దొంగిలించాడని విచారణలో తెలిసింది. నిందుతు డు కుషాయిగూడలోని సాయినగర్ కాలనీకి చెందిన చోటోలు విజయ్‌గా గుర్తించారు. తనపై గతంలో 15 కేసులున్నట్లు ఒప్పుకున్నాడు. ఆటోమొబైల్ దొంగతనాలు, ఒక ల్యాప్‌టాప్ దొంగతనం కేసు, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గంజాయి కేసుతో పాటు సస్పెక్ట్ షీట్ కూడా సదరు నిందితుడుపై ఉన్నట్లు తెలిసింది. దీంతో పోలీసులు నిందితుడితో పాటు అతడి వాహనం స్వాధీనం చేసుకుని కీసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చాక చక్యంతో వ్యవహారించి బైక్ దొంగను పట్టుకున్న కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లయ్య, హెూమ్ గార్డులు సుదర్శన్, కృష్ణ, ఇన్స్పెక్టర్ రవీందర్‌ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ



నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధితోపాటు సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఏఐఎంఐఎం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి. వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐఎంఐఎం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ మీర్జా రెహమత్ బిగ్ ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఏఐఎంఐఎం అధినేత అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు రాబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కె.పి. వివేకానందకి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి వారి సమస్యలను తీర్చే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మైనారిటీ సోదరుల అభివృద్ధి కోసం అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలు తీర్చామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మునీరుద్దీన్, నాయకులు ఫక్రు, మతిన్, అక్బర్, యాకూబ్, అజార్, జిలాని, కబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించి అధికారంలోకి రావడం ఖాయమని బిఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్, బతుకమ్మ బండ, నర్సింహ బస్తీ, రావి నారాయణ రెడ్డి నగర్ ఈస్ట్‌లో శుక్రవారం సాయంత్రం పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే ఎన్నికలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కే.పి వివేకానందను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ సభ్యులు మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

తొట్టెల కార్యక్రమానికి హాజరైన శంభీపూర్ రాజు



నవతెలంగాణ-దుండిగల్

సాగర్ రోడ్డు తుర్కయాంజాల్లో శుక్రవారం జరిగిన గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి కుమారుడి తొట్టెల కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, మహ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

జీడిమెట్ల పరిధిలో బూత్ స్థాయి సమావేశాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

2023 ఎలక్షన్స్ సందర్భంగా 132 - జీడిమెట్ల డివిజన్ పరిధిలో అయోధ్య నగర్ లో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.జోసెఫ్ (యేసు) ఆధ్వర్యంలో అయోధ్య నగర్ కాలనీ , వెల్ఫేర్ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానందని బలపర్సవలసినదిగా కోరారు. వాసులు ఎంతో సంతోషం తో వివేకానందకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కోర్డినేషన్ కమిటీ సభ్యులు, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమా నర్సయ్య, రాజకుమార్, ఉమేష్ సింగ్, జ్ఞానేశ్వర్ చారీ, సత్యనారాయణ చారీ, బి.లింగం పాల్గొన్నారు.

జనసేన పార్టీ బూత్ కమిటీల నియామకం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ బూత్ కమిటీలను నియమించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్‌ను శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కలిసి అతి త్వరలో జరగబోయే నాలుగో విడత జనసేన పార్టీ నియోజకవర్గ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని బూతులకి కమిటీలను నియమించారు. వాటికి సంబంధించిన వివరాలు త్వరలోనే విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లా శంకర్, నాగేంద్ర, వెంకటేశ్వరరావు, గడ్డం నాగరాజు కిషోర్, మహేష్ , పోలిశెట్టి సునీంద్ర, పండుగ సూర్య ముదిరాజ్, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కౌసల్య కాలనీ, మా విల్లాస్ రోడ్డు, మొదటి రోడ్డు. (మౌర్య) విఆర్టి హొటల్ ప్రక్కన, రాయల్ ప్లాజా అపార్ట్మెంట్లో నూతనంగా ఆపిల్ వెల్నెస్ సెంటర్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ 17వ వార్డు కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మా వార్డులో ఈ వెలనెస్ సెంటర్ ప్రారంభించటం, చాలా సంతోషం, కావున ఆరోగ్యరీత్యా అధిక స్థూలకాయం, అధిక సారీరక బరువు వున్నవారు, ఇక్కడికి వచ్చి వారు ఇచ్చే జ్యూస్ సేవించి, వారి సలహాలు, సూచనలు ఆహారానియమాలు పాటిస్తే తప్పనిసరిగా, మన శరీరంలోని కొలాస్ట్రాలు, అధిక బరువు తగ్గించికుని, ప్రతి ఒక్కరు సంతోషంగా, సుఖమయమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జల్లూరి రమణ, సుబ్బారావు, ప్రసాద రెడ్డి (బిల్డర్), దండు కృష్ణం రాజు వెల్నెస్ సెంటర్ వ్యవస్థాపకులు వడ్డికాసులు నాయుడు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బీజేపీ ఫిర్యాదు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ బుధవారం ఒక శాటిలైట్ ఛానల్ నిర్వహించిన టీవీ డిబేట్లో మాజీ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై భౌతికంగా దాడి చేయడం పట్ల... కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ తరపున బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కే పి వివేకానంద పై ఫిర్యాదు చేసారు. ఉద్దేశ పూర్వకంగా బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై దాడి చేసాడని, ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల పై భౌతిక దాడులు చేయడం పట్ల.. అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి, ఎన్నికల్లో ఫోటి చేసేందుకు అనర్హుడిగా ప్రకటించాలని కోరారు.

చిన్నారులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



నవతెలంగాణ-సిటీబ్యూరో

చిన్నారులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలల సంరక్షణ, హక్కులు(ఎన్‌సీపీసీఆర్) మార్గదర్శకల అమలుపై శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పానీయాల నుంచి చిన్నారులను దూరం చేసేలా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేసి ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువగా మత్తు పదార్థాలు ఉపయోగించే పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి అక్కడి చిన్నారులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా బాధితులు ఉంటే గుర్తించి వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించాలన్నారు. మహిళ సాధికారిక కేంద్రం ద్వారా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని సూచించారు. ఎన్‌సీపీసీఆర్ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలన్నారు. ప్రతి వైన్ షాప్ ముందు 18 ఏండ్ల లోపు పిల్లలకు మత్తు పదార్థాలు అమ్మకూడదని.. అమ్మితే శిక్ష అర్హులనే తెలిపే బోర్డులు పెట్టాలని ఎక్సైజ్ శాఖని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలకు దగ్గర్లో వైన్ షాపులు, పాన్ షాపులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మెన్ శైలజ, మెంబర్ టీఎస్‌సీపీసీఆర్ అరికల దేవయ్య, జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం నాయకుల ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావుకి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం యాప్రాల్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. యాప్రాల్‌లోని అంబేద్కర్ విగ్రహనికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తమ ప్రచారంలో భాగంగా యాప్రాల్‌లోని బాపూజీ నగర్, ఎంప్లాయిస్ కాలనీ, కిందిబస్తీలో ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ నాయకులు తమ పాదయాత్రలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ,ప్రజలకు వివరించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం, చంద్రశేఖర్, సాయి, రమేష్ యాదవ్, చెన్నారెడ్డి, టి. బాల్ రెడ్డి, జగన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం గౌడ్‌ను పరామర్శించిన బీజేపీ సీనియర్ నాయకుడు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజల్లో బీజేపీ పై పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్,బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై దాడి చేశాడని అన్నారు. ఒక శాటిలైట్ ఛానల్ నిర్వహించిన డిబేట్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై భౌతికంగా దాడి చేయడాన్ని బీజేపీ నేత సీనియర్ నాయకుడు మురళీధర్ రావు ఖండిస్తూ.. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలం గౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కేపీ వివేకానందకు ఓటమి భయం పట్టుకుందని, ఓడిపేతానని భయంతోనే శ్రీశైలం గౌడ్ పై దాడి చేశాడని అన్నారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్‌ని కేసీఆర్ రక్షిస్తాడని అనుకుంటున్నాడు..కేసీఆర్, కేటీఆర్ అండ చూసుకొని ఎగిరెగిరి పడుతున్నాడు. కేసీఆర్, కేటీఆర్, ఈ దగుల్బాజీ వివేకానంద్‌ని ప్రజలు తరిమి కొట్టడం ఖాయమనీ అన్నారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థికి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు దక్కకుండా ఓడించాలని కుత్బుల్లాపూర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

కూకట్‌పల్లి టికెట్ జనసేనకు కేటాయించారంటూ తప్పుడు ప్రచారం

- **వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**



నవతెలంగాణ-కూకట్‌పల్లి

భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీతో పొత్తు ఉన్న నేపథ్యంలో ఈసారి పొత్తులో భాగంగా నియోజకవర్గ సీటు జనసేన పార్టీకి కేటాయించినట్లు పలు మాధ్యమాలలో ప్రచారం అవుతున్న సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ టిక్కెట్ పైన ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. దానికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మాధవరం కాంతారావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి టిక్కెట్ కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం భారతీయ జనతా పార్టీ తీసుకోలేదని వెల్లడించారు. జనసేన పార్టీకి కేటాయించా రంటూ తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ బీజేపీ నేతల తరఫున ఈసారి కూకట్‌పల్లి సీటును బీజేపీకే కేటాయించాలని అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బీజేపీ చాలా బలంగా ఉందని ఈసారి నియోజకవర్గంలో తప్పకుండా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేసి భారతీయ జనతా పార్టీకి ఎమ్మెల్యే సీటును గెలిపించుకుని బహుమతిగా అందజేస్తామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

'నవరంగ్ కాంగ్రెస్ పార్టీ 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ'

పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు.శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు విద్య, ఉద్యోగ, తదితర రంగాల్లో 12 శాతం రిజర్వేషన్ల కోసం త్వరలో దేశవ్యాప్త చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్ల దాటిన వారికి, వృద్ధాప్య వికలాంగుల, వితంతువుల పెన్షన్ రూ.7,500 ఇస్తామన్నారు.డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల రుణ మాఫీ చేస్తామని, రైతు భరోసా తీసివేసి వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు.ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, పరిశ్రమల స్థాపనకు విదేశీ పెట్టుబడులను తెప్పించి వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు.గ్యాస్ రూ.350కి తగ్గించి ఏడాదికి 12 సిలిండర్లు ఇస్తామన్నారు.విదేశీ విద్యకు అయ్యే ఖర్చు భరించి, ప్రతీ విద్యార్థికి నెలకు రూ.10 వేలు ఇస్తామని, ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా వైద్యం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ బాబర్, నాయకులు సయ్యద్ సైదా, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్ సిక్కు సమాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎదురొడ్డి పోరాడే సైనికులలో అత్యధికులు సిక్కు లేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అమీర్ పేట లోని ఆదిత్య హోటల్ లో అమీర్ పేట సిక్కు సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా మిలన్ (ఆత్మీయ సమావేశం) లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సిక్కు సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కే తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అభివృద్ధి అంటే తలసాని,తలసాని అంటే అభివృద్ధి అని, సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి నిరూపించారని ప్రశంసించారు. ఏ సమయంలో నైనా ఎలాంటి అవసరమున్నా అండగా నిలిచే గొప్ప నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అని కొనియాడారు. అలాంటి నాయకుడు తమకు ఉండటం మా అదృష్టమని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో సిక్కు సమాజ్ మొత్తం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి వెంటే ఉంటుందని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని 10 సంవత్స రాలలో చేశామని వివరించారు. ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే లక్ష మెజార్టీ తో



గెలుస్తాననే నమ్మకం తనకున్నదని మంత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, గురుద్వార్ అధ్యక్షులు బాగిందర్ సింగ్, మాజీ మైనార్టీ కమిషన్ సభ్యులు సురేందర్ సింగ్, దర్శన్ సింగ్, అజ్జి సింగ్, నరేందర్ సింగ్, లాహోర్ సింగ్, టిల్లు సింగ్, ఆనంజిత్ కౌర్, గురుదీప్ సింగ్, సుమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కపిల్ వాయ్ దిలీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



భారీ మెజార్టీతో తలసాని శ్రీనివాస్‌ను గెలిపిస్తాం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



అమీర్‌పేటకు చెందిన పలువురు సిక్కులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. మైనార్టీ మోర్చా డివిజన్ అధ్యక్షులు కేవల్ సింగ్, దౌలత్ సింగ్, మున్నా బాయ్, జాకీ బాయ్, లతో పాటు మరో 10 మంది బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా రిటైర్డ్ ఇంటలిజెన్స్ అధికారి రోషన్ జిత్ సింగ్ వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాను తలసాని శ్రీనివాస్ యాదవ్ స్ఫూర్తితో రాజకీయాలలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు రోషన్ జిత్ సింగ్ తెలిపారు. నిత్యం గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న మాస్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అని చెప్పారు.

ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం బృందాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం తదితర బందాలను ఏర్పాటు చేశామని, ఆ బందాలన్నీ పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకునే క్రమంలో జిల్లాలో ఎన్నికల విధులను అధికారులు, సిబ్బంది పకడ్బందీగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు వెబ్ కాస్టింగ్, జీపీఎస్ స్ట్రీమింగ్‌కు టీఎంలకు నోడల్ అధికారులుగా జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఖాసిమ్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ బందం జిల్లాలో ఉన్న పది చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు ఉంటారని, వెబ్ కెమెరాలు సైతం 24 గంటల పాటు మానిటరింగ్ ఉంటుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను 10 బృందాలను ఏర్పాటు చేయగా, ఇవి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఖాసిమ్ ఆధ్వర్యంలో పని చేస్తాయని వెల్లడించారు. ఈ బందం సైతం 24 గంటల పాటు వెబ్క్యామ్, జీపీఎస్తో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా వీటన్నింటికీ కలెక్టరేట్‌లోని ఎఫ్-12లో మానిటరింగ్ ఉంటుందని తెలిపారు. సర్వే లైన్ బందాలు, చెక్ పోస్టుల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా నుంచి సైతం అన్ని నియోజవర్గాల పనితీరును పర్యవేక్షిస్తారని చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు తనిఖీలు చేపట్టాలని, విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎన్నికల ప్రవర్తనా నియావళి మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది అందరూ విధిగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజూ నివేదికలను పంపించాలని తెలిపారు. జారీచేసిన అనుమతులకు మించి వాహనాలను వాడకుండా చూడాలని, సభలు, సమావేశాల వివరాలను ఖచ్చితంగా బందాలు వీడియో రికార్డు చేయించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న అధికారులు, సిబ్బంది సరిపోకుంటే అవసరం మేరకు అదనపు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు.

బీసీలపై కపట ప్రేమ

నవ తెలంగాణ-అంబర్ పేట



బీసీల పేరు చెప్పి బీసీ లకు అన్యాయం చేసిన వ్యక్తి వీహెచ్ హనుమంతరావు అని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ రంగ ప్రదీప్ గౌడ్ అన్నారు. అంబర్ పేట నియోజకవర్గం లో బీసీలను అనుగదొక్కుతూ బీసీల పేరుతో నిత్యం కపట ప్రేమ కురిపిస్తూ బీసీలకు టికెట్ రాకుండా అడ్డుకున్న వ్యక్తి వీహెచ్ దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బీసీ వర్గానికి చెందిన నూత్రి శ్రీకాంత్ గౌడ్ అసెంబ్లీ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

సింథటిక్ ఫింగర్ ప్రింట్స్ తయారీ

- జీహెచ్ఎంసీ కార్మికులు విధులకు రాకున్నా హాజరైనట్టు నమోదు
- సర్కిల్ 14 శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సింథటిక్ ఫింగర్ ప్రింట్స్‌తో జీహెచ్ఎంసీ కార్మికులు విధులకు రాకున్నా హాజర్లు వేసి వేతనాలను కొల్లేస్తున్న జీహెచ్ఎంసీ(అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను నార్త్‌జోన్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి 22 సింథటిక్ వేలిముద్రలు, బయో మెట్రిక్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సీసీఎస్ ఏసీపీ జీ.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు ఫలుక్‌నుమాకు చెందిన సబావత్ రవికుమార్ జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్ 14లో అవుట్ సోర్సింగ్‌లో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని అక్రమా లకు పాల్పడుతున్నాడు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కొందరి కార్మికుల వేలి ముద్రలను సేకరించిన



నిందితుడు సింథటిక్ (నకిలీ) వేలిముద్రలను తయారు చేశాడు. జీహెచ్ఎంసీ సర్కిల్ 14లో పనిచేసే కొందరు కార్మికులు విధులకు హాజరుకాకున్నా విధులకు వచ్చినట్టు బయోమెట్రిక్ మిషన్ సహాయంతో హాజరైనట్టు వేస్తున్నాడు. కార్మికులకు వచ్చే వేతనాలను గుట్టుచప్పుడు కాకుండా కొల్లేస్తున్నాడు. సమాచారం అందుకున్న నార్త్‌జోన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ బీ.నర్సింహులు నేతృత్వంలో విచారణ చేపట్టారు. విచారణలో నిందితుడు అక్రమాలకు పాల్పడుతున్నాడని తేలడంతో అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని మంగళ్‌హాట్ పోలీసులకు అప్పగించారు.

రూ.1,78,30,000 హవాలా సొత్తు స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆసిఫ్‌నగర్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భారీ ఎత్తున హవాలా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారినుంచి రూ.1,78,30,000నగదుతోపాటు ఓమినీ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఏసీపీ ఎల్.రాజా వెంకటరెడ్డి తెలిపిన వివరాల మేరకు గుడిమాల్కాపూర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద ఆసిఫ్‌నగర్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో షేక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ సానవాజుద్దీన్, మహమ్మద్ షాబుద్దీన్‌లు ఓమినీ వ్యాన్‌లో వచ్చారు. వాహనాన్ని ఆపిన ఇన్‌స్పెక్టర్ జీ.వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో నగదును గుర్తించిన పోలీసులు సంబంధిత పేపర్లు చూపించాలని కోరారు. అయితే సరైన పత్రాలు లేకపోవడంతో హవాలా రూపంలో డబ్బులు తరలిస్తున్నారని గుర్తించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందిం చింది. దాని ప్రకారం ఎక్కడెక్కడ ఏఏ కార్యక్రమాలు నిర్వహించినా ఎన్నికల కమిషన్ ప్రకారం ఖర్చులను పరిగణలోకి తీసుకుంటారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ధరలు వేర్వేరుగా ఉంటాయి. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన నిర్ణీత ఖర్చు కన్నా ఎక్కువ ఖర్చయితే సంబంధిత అభ్యర్థిపై చర్యలు తీసుకునేలా ఎన్నికల కమిషన్ అన్ని రకాల పకడ్బందీ కార్యాచరణతో ఉంది. ఈ విషయంలో జిల్లాలోని అధికారులు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిరంతరం నిఘా ఉంచారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో అన్ని పార్టీల అభ్యర్థుల ఖర్చులపై వ్యయ పరిశీలకులు నిరంతరం నిఘా ఉంచుతారు. జిల్లా వ్యయ పరిశీలన బందం ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. అభ్యర్థుల వ్యయం వివరాలను రెండు రోజులకోసారి అధికా రులకు సమర్పించాల్సి ఉంటుంది. లేకుంటే అభ్యర్థులకు నోటీసులు అందిస్తారు. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకుని అభ్యర్థులు జా గ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఎన్నికల ప్రచార సమయంలో ఖర్చుకు సంబంధించి లెక్కలను సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుంది. లేకుంటే చర్యలు తీసుకుంటారు. వ్యయ పరిశీలకుల నిఘా ఎప్పటికప్పుడు అభ్యర్థుల ఖర్చులపై నిఘా ఉంటుంది. ఎన్నికల సమయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యర్థులు వెచ్చించే ఖర్చు వివరాలను ఇప్పటికే ఎన్నికల సంఘం వెలువరించింది.

ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి : గౌతమ్, మేడ్చల్-మల్కాజిగిరి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయంపై ఎన్నికల వ్యయ పరిశీలకు లు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అభ్యర్థులు తమ వ్యయం వివరాలను రెండు రోజులకోసారి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. లేకుంటే అభ్యర్థులకు నోటీసులు అందజేస్తాం. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి. లేకుంటే చర్యలు తీసుకుంటాం. ఎన్నికల వ్యయ పరిశీలకులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
16
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

పాలకవర్గ అభివృద్ధి నిరోధక శక్తులను ఓడించండి

-యూసీసీఆర్ (ఎం-ఎల్) అభ్యర్థులను బలపర్చండి

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల్లో యూసీసీఆర్ఎస్ఐ (ఎం౦-ఎల్) (భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మా-లె) పాల్గొంటున్నది. ఈ ఎన్నికల్లో అమెరికా అగ్రరాజ్య యుద్ధ వ్యూహంలోకి దేశాన్ని, దేశ ప్రజలను ఊడుస్తున్న పాలకవర్గ అభివద్ధినిరోధక శక్తులను ఓడించాలని, యూసీసీ ఆర్ (ఎం-ఎల్) అభ్యర్థులను బలపరచి, ఓటు వేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్రంలో 40 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెడుతున్నట్టు ప్రకటించింది. ఈ సందర్భంగా పాలకవర్గాల అభివద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ విస్తతంగా ప్రచారం సాగిస్తామని ప్రకటించారు. ప్రజలు భ్రమలు విడనాడి, తమ మౌలిక సమస్యల పరిష్కారం కోసం భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారోద్యమం ద్వారా విప్లవ ప్రజావుర పరిరక్షించి, కాపాడి, విస్తరింపజేయనున్నట్టు ప్రకటించారు. 1.భారతదేశం 'క్వాడ్' నుంచి బయటకు రావాలి. ఇండో-పసిఫిక్ వ్యూహం అని పిలవబడుతున్న దాన్ని తిరస్కరించాలి. అమెరికా అగ్రరాజ్య అనుకూల విదేశాంగ విధాన పరిధి నుంచి బయటపడాలి. దానికి బదులుగా దేశం నిజమైన జాతీయ ప్రయోజనాలకు, శాంతికి, అభివద్ధికి తోడ్పడే, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించాలి. కుంటి సాకులు చూపించి సాగించే యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించాలి.

సస్పెన్స్‌కు తెర!



(మొదటిపేజీ తరువాయి)

చార్మినార్ సీటు ఎవరికో..!

కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో పాతబస్తీలోని చార్మినార్ స్థానానికి అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ సీటు మరోసారి పెండింగ్‌లో పడింది. అయితే టీడీపీ నుంచి వచ్చిన మస్కత్ అలీకి ఈ సీటు కేటాయిస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. అది జరగలేదు. ఈ సీటు కోసం ఒకరిద్దరు పోటీ పడుతున్న ప్పటికీ.. మస్కత్ అలీ వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్టు సమాచారం. ఒకటి రెండ్రోజుల్లో ఓ క్లారిటీ వస్తుందని టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలావుంటే ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేయాలని భావించిన ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డికి మాత్రం ఆ పార్టీ అధిష్టానం అంబర్‌పేట్ నుంచి అవకాశం కల్పించింది. అదే సమయంలో ఖైరతాబాద్ సీటును పీజేఆర్ కుమార్తె పి.విజయా రెడ్డికి ఖరారు చేసింది. జూబ్లీహిల్స్ సీటు మహ్మద్ అజహరుద్దీన్‌కి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ టికెట్ గద్దర్ కుమార్తె డాక్టర్ జీవీ వెన్నెలకు కేటాయించింది. కూకట్ పల్లి టికెట్ బండి రమేష్‌కు ఇవ్వగా.. ఎల్బీనగర్ నుంచి మధు యాష్కీ గౌడ్, శేరిలింగంపల్లి వి. జగదీశ్వర్ గౌడ్ బరిలో దిగనున్నారు. ఇక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించిన సీట్లలో ముషీరాబాద్ నుంచి అంజన్‌కుమార్ యాదవ్, నాంపల్లి ఫిరోజ్ ఖాన్, గోషామహల్ మొగిలి సునీత రావు, సనత్‌నగర్ కోట నీలిమ, మలక్‌పేట షేక్ అక్బర్, కార్వాన్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హజ్రి, చాంద్రయణగుట్ట బోయ నగేశ్ (నరేశ్), యాకత్‌పుర కె. రవి రాజు, బహదూర్‌పుర రాజేశ్ కుమార్ పులిపాటి, సికింద్రాబాద్ ఎ.సంతోష్ కుమార్ ఉండగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు వస్తే.. ఉప్పల్ నుంచి ఎం.పరమేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి మైనంపల్లి హన్మంతరావు, మేడ్చల్ నుంచి తోటకూర వజ్రేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ నుంచి కొలన్ హన్మంత్ రెడ్డి ఉన్నారు.

ఇక నువ్వా-నేనా..

హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలో మొత్తం 20 నియోజకవర్గాలకుగాను బీఆర్ఎస్ నాంపల్లి, గోషామహల్ మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అంతేగాక రెండు నెలల కిందటే అభ్యర్థిత్వాలు ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇంకా అప్పటికీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకపోవడంతో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత పాదయాత్రలు షురూ చేశారు. ఇప్పటికే ఒక విడుత ప్రచారం సైతం పూర్తిచేసి.. మరో విడుత ప్రచారానికి ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ మొదటి విడతలో గ్రేటర్‌లోని 20 స్థానాల్లో 14 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. దీంట్లో ముఖ్యమైన స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. తాజాగా రెండో విడుత జాబితా విడుదల చేయగా.. అందులో నగరంలోని చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ మినహాయిస్తే.. మిగిలిన స్థానాలైన అంబర్‌పేట్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కంటోన్మెంట్, కూకట్‌పల్లితో పాటు ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. అంతేగాక అభ్యర్థులెవరని తేలడంతో ఇక రాజకీయ ప్రచార వేడి మొదలు కానుంది. నువ్వా, నేనా అనే రీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్

గడపగడపకు ఆరు గ్యారంటీ పథకాలు

- గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో, సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డు పథకాలను వివరిస్తూ గోషామహల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి సునీత రావు పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం గన్‌ఫౌండ్రి, బొగ్గులకుంట, కింగ్ కోఠి వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డు కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం సునీత రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2,500, వంటగ్యాస్ సిలిండర్ 500కి, రైతు భరోసా ద్వారా ప్రతిఏటా రూ.15వేలు, ఎరువులకు వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలానికి 5లక్షలు తదితర గ్యారంటీ పథకాలను అందిస్తామని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, ఆయా డివిజన్‌ల మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ అజారుద్దీన్ కు టికెట్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ అజారుద్దీన్ కు టికెట్ ఇచ్చిన సందర్భంగా , నియోజకవర్గంలోని సీనియర్ నాయకుడు టీ హెూప్ సంస్థ చైర్మన్ కే ఉపేందర్ రెడ్డి కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో కలిసి స్వీట్ పంచుకొని ఒకరికొకరు అభినందనలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నుండి నేను కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ, అజారుద్దీన్ కు కాంగ్రెస్ టికెట్ రావడం నాకు చాలా సంతోషంగా ఉందని , అజారుద్దీన్ ఢిల్లీ నుండి రాగానే రేపటి నుండే ప్రచార కార్యక్రమాలు ,సమావేశాలు నిర్వహిస్తామని , అదేవిధంగా నియోజకవర్గంలో 30 వేలకు పైగా వాహెప్ కుటుంబ సభ్యులు ఓటర్లుగా ఉన్నారని, నా వంతు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి జూబ్లీహిల్స్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మహమ్మద్ అజారుద్దీన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని. నాబలంఏమిటో ప్రతిపక్ష పార్టీలకు చూపెడతానని కే ఉపేందర్ రెడ్డి అన్నారు.



రీ ఓరియంటేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి డబ్ల్యూహెచ్‌ఓ నుంచి సీవీహెచ్‌ఓ డాక్టర్ వాసిమ్, సీపీహెచ్‌సీ సొల్యూషన్‌తోపాటు ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్) ప్రోగ్రాం కోసం రీ ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులందరికీ ఎన్‌సీడీ అప్లికేషన్ శిక్షణను అందించింది. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయంలో రీ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైపర్ టెన్షన్, క్యాన్సర్, డయాబెటిస్, కార్డియోవాస్కులర్ డిసీజెస్, స్ట్రోక్ వంటి ఎన్‌సీడీ పరిస్థితుల నివారణ, నియంత్రణపై దష్టి సారించి, ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ప్రాముఖ్యతను డాక్టర్ టి.రఘునాథ్ స్వామి వివరించారు. విధి నిర్వహణలో వైద్య అధికారులకు ఈ అంశాలు కీలకమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు వద్ద నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సూచనలను అనుసరించి, నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ కోసం ఆరోగ్య సంరక్షణ కేంద్రాల సంసిద్ధతను ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు హాజరైన మానిటరింగ్ ఆఫీసర్ ఏబీహెచ్‌ఏ కార్డ్‌లకు, టెలి కన్సల్టేషన్‌ల సంబంధిత ప్రక్రియలను వేగవంతం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్‌తోపాటు, సంబంధిత వైద్యాధికారులకు ఎస్‌క్యూఏఎస్ సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. వారి ఆరోగ్య సౌకర్యాలను గుర్తించినందుకు తన ప్రశంసలను వ్యక్తం చేశారు. జిల్లా అంతటా ప్రతి ఆరోగ్య కేంద్రంలో గుణాత్మక ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను నిర్వహించడం, అందించడం పట్ల కట్టుబడి ఉండాలని సూచించారు.

నగరంలో ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ స్పోర్ట్స్ ఈవెంట్ ప్రమోటర్ బ్లూబ్యాండ్ స్పోర్ట్స్ 17 ఏండ్ల తర్వాత నగరంలో ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్‌ని ప్రకటించింది. తెలంగాణ మోటార్ స్పోర్ట్స్ ఫౌండేషన్, మోటార్‌స్పోర్ట్స్ క్లబ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్లూబ్యాండ్ ఎఫ్‌ఎంఎస్‌సీఐ ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్ 2023లో, దేశవ్యాప్తంగా ప్రతిభ గల 55 మంది డ్రైవర్‌లు పోటీ పడనున్నారు. మండోవి రేసింగ్‌కు చెందిన అరూర్ అర్జున్ రావు, సహ-డ్రైవర్ సతీష్ రాజగోపాల్, ఈ ఏడాది మూడు రౌండ్‌లలో విజేతలు, ప్రస్తుతం గణనీయమైన 60 పాయింట్ల ఆధిక్యాన్ని కలిగి ఉన్నారు. సురక్షితమైన ముగింపుతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలోని శివార్లలో శని, ఆదివారాల్లో జరిగే ఈ ర్యాలీ వేదికల్లో అర్జున్ అవార్డు గ్రహీత గౌరవ్ గిల్, అమిత్‌రాజిత్ ఘోష్, కర్ణ కడూర్, చేతన్ శివరామ్, ఆదిత్య ఠాకూర్, రాహుల్ కాంతరాజ్, నలుగురు మహిళా డ్రైవర్‌ల నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. ఐఎన్ఆర్‌సీ-2 విభాగంలో ఫిలిప్పోస్ మత్తై, శ్రీనివాస మూర్తి పట్టికలో ముందంజలో ఉండగా, ఐఎన్ఆర్‌సీ-3 డ్రైవర్ల తరగతిలో డారియస్ ష్రాఫ్ అగ్రస్థానంలో ఉండగా, సహ-డ్రైవర్ల గణనలో షాహిద్ సల్మాన్ అగ్రస్థానంలో ఉన్నారు. ఐఎన్ఆర్‌సీ-4 డ్రైవర్ల పట్టికలో అభిన్ రాయ్ ముందంజలో ఉన్నాడు. సహ-డ్రైవర్ల గణనలో ప్రమోద్ రామన్ ముందున్నాడు.

ఇంటింటి ప్రచారం ప్రారంభించిన శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం సొంత గ్రామం నాదర్ గుల్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక నిర్వహించారు. తర్వాత తల్లీదండ్రుల ఆశీస్సులు తీసుకొని, ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, సహకార సంఘం బ్యాంకు మాజీ చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, మహిళా మోర్చా నాయకురాళ్లు, స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వజనుల సంక్షేమమే సబితమ్మ లక్ష్యం



- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

సర్వజనుల సంక్షేమమే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లక్ష్యం అని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఆర్కేపురం డివిజన్లోని మార్గదర్శి కాలనీ, సిరి నగర్, వాస్తు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలిపారని చెప్పారు. రైతుబంధు, దళిత బంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని మరోసారి గెలిపించుకుందామని అన్నారు. అనంతరం ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్, సాజీద్, శేఖర్, జాహీద్, జగన్, శ్రీరాములు, బాలు శ్రీ, రమేష్, శ్రీమన్నారాయణ, లిక్కి ఊర్మిళ రెడ్డి, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు

నవతెలంగాణ - సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ దుర్గా భవానీ నగర్ కాలనీలో దుర్గా మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 11 రోజులు పూజలు అందుకున్న అమ్మవారికి గురువారం రాత్రి భారీ ఊరేగింపు చేసిన అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం ఈ ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్, రామ్ రెడ్డి, బద్రి రెడ్డి, ఎల్ ఎన్ రెడ్డి, రాజేందర్ గౌడ్, చైర్మన్ మురళీధర్ రెడ్డి, న్యమాల వెంకటయ్య, వేణుగోపాల్ రెడ్డి, అనిల్, డాక్టర్ రంగారెడ్డి, ప్రభాకర్ గౌడ్, శంకర్ ప్రధాన అర్చకులు భారత్ శర్మ, రత్నమాచారి, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మను గెలిపించండి : అర్కల కామేష్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి..మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెలగూడలో కారు గుర్తుకు ఓటు వేసి, సబితమ్మను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఎవరూ ఊహించని విధంగా వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి.. మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో హై టెక్ సిటీగా తీర్చిదిద్దిన ఘనత సబితా ఇంద్రారెడ్డికే దక్కిందన్నారు. ఒక వైపు ఐటీ కంపెనీలు, మరో వైపు మెడికల్ కాలేజీతో పాటు మరెన్నో విద్యా సంస్థలు నెలకొల్పిన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని కొనియాడారు. అందుకే ఇంత అభివృద్ధి చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు గజ్జల రామచందర్, గౌరి శంకర్, బీఆర్ఎస్ నాయకులు దీప్ లాల్ చౌహన్, యాదగిరి, వంటేరు నర్సింహారెడ్డి, యువజన నాయకులు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

కొత్త మనోహర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిన నేత కొత్త మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి 60 గజాల నివాస స్థలం, నిరుపేద కుటుంబానికి పెళ్ళి బహుమానాలు (నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు పూస్తే మెట్టెలు, ఇంటి సామగ్రి, టీవీ, ఫ్రిజ్, అల్మారి, మంచము ఇతరములు), నియోజకవర్గంలో ఇప్పటి వరుకు 3వేల కుటుంబాలకు 60 గజాల నివాస స్థలం కేఎంఆర్ ట్రస్ట్ ద్వారా పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో



మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం, ప్రయివేట్ స్కూళ్లకు ధీటుగా ఉచిత నోట్ పుస్తకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్నీ వేళలా అందుబాటులో ఉండి, గుడ్ మార్నింగ్ మహేశ్వరం పేరుతో మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి రోజు పర్యటించి..ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేఎంఆర్ అనుచరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్కడ నిర్లక్ష్యం చేయొద్దు

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్

నవతెలంగాణ - ధూల్ పేట్

ఉస్మానియా ఆసుపత్రిలో ఎక్కడ నిర్లక్ష్యం చేయొద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి ఆర్ఎంఓ అధికారులతో కలిసి పాత భవనం పార్కింగ్ ప్రాంతాన్ని, లివర్ కేర్ విభాగం, వంటగది పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. తర్వాత వంటగదిలో ఈ మధ్య కాలంలో తెచ్చిన వంట సామగ్రి, పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనులు, సెక్యూరిటీ, శానిటేషన్, వంటగది, వాషింగ్ పనితీరును కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సెక్యూరిటీ వారి పొజిషన్లో వారు పని చేయాలని సూచించారు. పార్కింగ్‌కు అంతరాయం కాకుండా, రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రి అంతర్గత ప్రాంతాలు, ప్రాంగణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. విధి నిర్వహణలో రోగులపట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

అరుంధతీనగర్‌లో బీఎస్పీ పాదయాత్ర



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం లోని అరుంధతి నగర్‌లో బీఎస్పీ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇంచార్జ్ పోచగారి నరేందర్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ పాదయాత్ర నిర్వహించారు. అరుంధతి నగర్ బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని బీఎస్పీకే అవకాశం కల్పిస్తే పూర్తి స్థాయిలో శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్రహార్ హుస్సేన్ ఆజాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కన్వీనర్, విశ్వ చారి, జిల్లా ఉపాధ్యక్షులు,బండారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి, నందకుమార్ , జిల్లా కార్యదర్శి, పి వై పరమేశ్వర్, నియోజకవర్గం అధ్యక్షులు, రహీం ఖాన్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, విజయ్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు,విశ్వనాథ్ మహారాజ్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు, హరి ప్రసాద్ భోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

20 కిలోల గంజాయి స్వాధీనం

-మౌలాలి, మల్కాజిగిరి రైల్వే స్టేషన్లలో తనిఖీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సాధారణ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిం చిన తనిఖీల్లో 20 కిలోల గుంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్-మల్కాజిగి రి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ఏపీ అండ్ ఈఎస్ బి.ముకుం దరెడ్డి పర్యవేక్షణలో డీటీఎఫ్ మల్కాజిగిరి, ఎటీఎఫ్ హైదరాబాద్, ఎస్ఓటీ మల్కాజిగిరి, ఎస్‌హెచ్ఓ మల్కాజిగిరి లతో కూడిన బృందం శుక్రవారం ఉదయం మౌలాలి రైల్వేస్టేషన్ సమీపంలో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో మహేంద్ర సేథీ అనే వ్యక్తి అనుమా స్పదంగా కనిపించాడు. ఆ వ్యక్తి వద్ద గల బ్యాగ్‌ను తనిఖీ చేయగా.. అందులో 20 కిలోల గంజాయిని గుర్తించారు. విచారణ చేపట్టగా.. ఈ గంజాయిని ఒడిస్సా నుంచి తీసుకొస్తున్నట్టు గుర్తించారు.

మల్కాజిగిరి రేల్వే స్టేషన్‌లో తనిఖీలు..

మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఉన్న బ్యాగ్‌లో రెండు కిలోల గంజాయి లభించింది. ఈ తనిఖీల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ భరత్ భూషన్, మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ ఎం.లక్ష్మణ్ సింగ్, ఎస్సైలు కుమారస్వామి, ధన్ రాజ్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా సైనికుల్లా పనిచేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

రాబోయే ఎన్నికలలో అంబర్ పేటలో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు సైనికునిలా పనిచేయాలని ముంబాయి ఎంపీ మనోజ్ కోటక్ పిలుపునిచ్చారు. బిజెపి నగర కార్యాలయంలో ముంబాయి ఎంపీ మనోజ్ కోటక్ ను సన్మానించిన అనంతరం అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్ అధ్యక్షతన జరిగిన అంబర్ పేట అసెంబ్లీ సమావేశానికి ముంబాయి ఎంపీ మనోజ్ కోటక్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలంగా ఉన్నా నియోజకవర్గాలలో అంబర్ పేట ముఖ్యమైనదని, అందుకే అంబర్ పేటలో బిజెపి జెండాను మరొకసారి ఎగరవెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సందీప్ సాయి, కృష్ణ గౌడ్, వనం రమేష్, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

బీసీవై పార్టీ మొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు

మేడ్చల్ నుండి ఓరుగంటి పోటీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రాంచంద్ర యాదవ్ చేతులు మీదుగా , జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర కార్యాలయం నందు పార్టీ కండువాని కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం ఓరుగంటి వెంకటటెశ్వర్లు ను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా లోని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా నిర్ణయించారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఏడు సంవత్సరాలుగా మేడ్చల్ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న నన్ను, నా పై విశ్వాసం ఉంచి బలహీన వర్గాల కి చెందిన ఉన్నత విద్య వంతుడుఅయినా రైతు బిడ్డనయిన, నా సమర్థత ని గుర్తించి నాకు పార్టీ టికెట్ ని కేటాంచిన సందర్భంగా వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా బీసీ పార్టీ గళాన్ని వినిపిస్తానని వెంకటేశ్వర్లు తెలియజేశారు.

నేను లోకల్..మంత్రి మల్లారెడ్డి నాన్ లోకల్

- తోటకూర వజ్రేష్ యాదవ్
- మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు తీసుకొని బీఫాంలు అమ్ముకున్నారు
- తడి బట్టలతో ఆలయంలో ప్రమాణం చేయడానికి నేను రెడీ.. నువ్వు సిద్ధమా
- మంత్రి మల్లారెడ్డికి సవాల్



నవతెలంగాణ-మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి స్థానిక వ్యక్తే కాదని స్థానికేతరుడని ఓటు హక్కు సైతం బోయిన్ పల్లిలో ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం లింగాపూర్, రాజబొల్లారం, రాయిలాపూర్, ఎల్లంపేట గ్రామాల్లోని దాదాపు 200 మంది నాయకులు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి రాజకీయంలో తనకన్నా 20సంవత్సరాల జూనియర్‌ని గుర్తు చేశారు. జోకర్ బ్రోకర్ మాటలు చెబుతూ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ, ప్రైవేటు భూములను యాదేచ్ఛగా కబ్జా చేశారని ఆరోపించారు.పూలు,పాలు అమ్మే వ్యక్తికి వందల ఎకరాలు భూములు,లక్ష కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మల్లారెడ్డి యూనివర్సిటీకి దొంగ అనుమతులు తీసుకుని మున్సిపాలిటీకి లక్షల డబ్బు పన్ను ఎగవేత కొట్టారని అన్నారు.నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే మల్లారెడ్డి కాలేజీలు,సంస్థలపై విచారణ చేసి వందల ఎకరాలను పేద ప్రజలకు పంచుతామని స్పష్టం చేశారు. మేడ్చల్ మండలంలోని జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి మల్లారెడ్డిని తెలిపారు. అక్రమంగా ఆస్తులు సంపాదించావ్ కాబట్టే ఈడీ కేసులు పెడితే మోదీ దగ్గరికెళ్లి బ్రతిమాలిక్కున్నాడని ఎద్దేవా చేశారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే సుధీర్ రెడీ పొట్ట కొట్టి ఎమ్మెల్యే సీటు గుంజుకున్నాడని అన్నారు. తాను నికార్స్ అయినా యాదవ్ బిడ్డవని అందరిని కలుపుకొని మేడ్చల్ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కౌన్సిలర్ చాపరాజు, మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బాల్‌రెడ్డి, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు పోచయ్య,మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,రాఘవేంద్ర గౌడ్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దుడ్డు సంజీవ, యూత్ మాజీ అధ్యక్షుడు రేగు రాజు, నాగరాజు, హన్మంత్ రెడ్డి,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, మహిళా నాయకురాలు సరిత, నిషితరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్‌లో కాంగ్రెస్ టికెటు స్థానికులకే కేటాయించాలి

నవతెలంగాణ-బేగంపేట్



కాంగ్రెస్ పార్టీ సనతనగర్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ను స్థానికులకే కేటాయించాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమీటీ మాజీ ఉపాధ్యాక్షులు ఇబ్రహీం ఫాబేల్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఇటీవల సనత్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణమాలపై తీవ్రంగా స్పందించిన ఇబ్రహీం పాడేల్. శుక్రవారం బేగంపేట విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలో సనత్‌నగర్ నియోజకవర్గం నుండి కోట నీలిము పేరు ఖరారు కావ డంతో ఇక ఎవరు అవసరం లేదన్నలు కార్యకర్తలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పనత్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘన చరిత్ర ఉందని, ఆలాంటి పార్టీలో కొంతమంది బయట వ్యక్తులు వచ్చి కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నరెడ్డి మనవడుగా మర్రి ఆదిత్య రెడ్డికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అన్ని అర్హతలు ఉన్న విషయాన్ని అధిష్టానం గుర్తించి టికెట్ విషయంలో మరోసారి ఆలోచించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లనున్నట్లు ఆయన తెలియజేశారు.. బేగంపేట డివిజన్ అధ్యక్షుడుగా బయట వ్యక్తిని ఉంచడం వల్ల డివిజన్లో ఉన్న నాయకుల మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రికి ఆసక్తి లేదు

నవతెలంగాణ-బేగంపేట్

స్థానిక మంత్రికి తన సొంత అభివృద్ధి తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై ఆసక్తి లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి అభయ హస్తం పాద యాత్రలో భాగంగా శుక్రవారం రామ్ గోపాల్పే ట్ రాంగోపాల్ పేట్ డివిజన్లోని నల్లగుట్టలో డాక్టర్ కోట నీలిమ పాదయాత్ర నిర్వహించా రు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీలను వివరించారు. డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాల అమలులో పూర్తి వివక్ష చూపిస్తున్నారన్నారు. సమస్యలను కాంగ్రెస్ పరిష్కారిస్తుందన్నారు.



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 61,960	---	---
22 క్యారెట్లు	- 56,800	---	---
కిలో వెండి	- 77,500	6	500




చికెన్ ధరలు
హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 114
రిటైల్ (లైవ్)	రూ. 136
స్కిన్‌తో	రూ. 197
స్కిన్‌లెస్	రూ. 224

ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రారంభం



న్యూఢిల్లీ : 'ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఏడో ఎడిషన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సులో ప్రధాని మాట్లా డుతూ కాంగ్రెస్‌ను 'కాలం చెల్లిన ఫోన్'తో పోల్చుతూ విమర్శలు చేశారు. 2014లోనే ప్రజలు ఆ ఫోన్లను వదిలేసి.. దేశ గతిని మార్చే ప్రభుత్వాన్ని ఎంచుకున్నారని అన్నారు. 'కాలం చెల్లిన ఫోన్లలో స్తంభించిన స్క్రీన్లపై.. ఎన్నిసార్లు స్వైప్ చేసినా, ఎన్ని బటన్లు నొక్కినా ఫలితం ఉండదు. రీస్టార్ట్ చేసినా, బ్యాటరీకి ఛార్జింగ్ పెట్టినా.. చివరకు బ్యాటరీ మార్చినా ఆ ఫోన్లు పనిచేయవు. గత ప్రభుత్వం కూడా అలాంటి స్థితిలోనే ఉండేది. 2014లోనే ప్రజలు అలాంటి కాలం చెల్లిన ఫోన్లను వదిలించుకున్నారు. ఈ దేశానికి సేవ చేసేందుకు మాకు అవకాశం కల్పించారు. 2014 కేవలం తేదీ మాత్రమే కాదు. అదో పెను మార్పు' అని మోడీ తెలిపారు. అలాగే సాంకేతిక రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని గుర్తుచేశారు. 'భారత్ ఇప్పుడు 6జీ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. బ్రాడ్‌బ్యాండ్ వేగంలో భారత్ గతంలో 118 ర్యాంక్‌లో ఉండగా.. ఇప్పుడు 43వ ర్యాంక్‌కు ఎగబాకింది. ఇటీవలే గూగుల్.. భారత్‌లో పిక్సెల్ ఫోన్‌ను తయారు చేయనున్నట్లు ప్రకటించింది. శామ్‌సంగ్ ఫోల్డ్ 5, యాపిల్ ఐఫోన్ 15 ఇప్పటికే దేశంలో తయారవుతున్నాయి' అని చెప్పారు. టెక్ విప్లవంలో యువత పాత్ర కీలకమని అన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ వేగంగా వృద్ధి చెందుతోందని తెలిపారు.

జియో స్పేస్ ఫైబర్ ఆవిష్కరణ

ఈ సదస్సులో ముకేష్ అంబానికి చెందిన రిలయన్స్ జియో దేశంలో తొలి శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రధాని మోడి లాంచనంగా ఆవిష్కరించారు. జియో స్పేస్ ఫైబర్ పేరుతో భారత్‌లో ఇప్పటి వరకు ఇంటర్నెట్ సదుసాయం లేని ప్రాంతాలకు, ప్రతి ఇంటికీ డిజిటల్ సేవలను చేరువ చేయడానికి జియో ఫైబర్, జియో ఎయిర్ ఫైబర్ వంటి బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులతో పాటు జియో స్పేస్ ఫైబర్‌ను కూడా ప్రారంభించామని సంస్థ తెలిపింది.

మెట్రో షుస్ తన పండుగ ప్రచారాన్ని 'టేక్స్ యు టు ది న్యూ' ప్రారంభించింది

నవతెలంగాణ - హైదరాబాద్

1995 నుంచి మెట్రో షుస్ ప్రతీ ఒక్కరికీ తెలుసు. సామాన్యులకు కూడ అందుబాటు ధరల్లో అంతర్జాతీయ స్థాయి షుస్ మరియు చెప్పులను అందిస్తున్న ఏకైక సంస్థ మెట్రో షుస్. మెట్రో షుస్ 159 నగరాల్లో 290కి పైగా స్టోర్‌లతో భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన మరియు విశ్వసనీయమైన ఫుట్‌వేర్ బ్రాండ్‌గా ఉంది. గత ఆరు దశాబ్దాలుగా, మెట్రో బ్రాండ్ అంతర్-తరాలను ప్రభావితం చేయగలిగింది. మెట్రో షుస్ యొక్క చెప్పులు అన్ని సందర్భాలలో వినియోగదారుల జీవిత ప్రయాణంలో అంతర్భాగం అయ్యాయి. ఈ పండుగ సీజన్‌లో, మెట్రో షుస్ తన తాజా ప్రచారాన్ని ఆవిష్కరించడం ద్వారా ఈ వారసత్వాన్ని సగర్వంగా కొనసాగిస్తోంది., 'టేక్స్ యు టు ది న్యూ, క్యాంపెయిన్ తో కలిసిమెలిసి, ప్రేమ, మరియు కలకాలం కనెక్షన్‌ల యొక్క అంతర్లీన స్ఫూర్తికి ఇది సంకేతంగా నిలుస్తుంది. వినియోగదారులకు అవసరాలను ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవడం ద్వారా మరియు సాధ్యమైనంత ఉత్తమంగా వారికి నాణ్యమైన షుస్ మరియు పాదరక్షలను అందిస్తూ ఒక లోతైన సంబంధాన్ని ఏర్పరచుకుంది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కొత్తగా వస్తున్న ఆధునికతను స్వీకరిస్తూ, మెట్రో షుస్ ఎల్లప్పుడూ మారుతున్న ప్రాధాన్యతలకు సరిపోయేలా మరియు వయస్సు వర్గాల వారి అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా తన శైలులను తిరిగి ఆవిష్కరించింది.

దుబాయ్‌లో అవుట్‌డోర్ అందాలు

నవతెలంగాణ - హైదరాబాద్

విలాసవంతమైన జీవితానికి చిరునామా దుబాయ్. ఎడారి నగరమే అయినా చల్లటి వాతావరణం నగరాన్ని ఆహ్లాదపరిస్తే, ఆరుబయట అందాలను ఆస్వాదించడానికి, దుబాయ్ యొక్క అత్యంత ఆకర్షణీయమైన కార్యకలాపాలలో పాల్గొనడానికి ఎన్నో అద్భుతాలు ఇక్కడ వున్నాయి. దుబాయ్‌లో వినూత్న అనుభవాలను పొందటానికి ఎన్నో వున్నాయి. ఈ ఔట్‌డోర్ అనుభవాలను పరిశీలిస్తే...దుబాయ్ క్రొకోడైల్ పార్క్‌లో, 250కి పైగా నైలు మొసళ్లను చూడవచ్చు. ఈ ఉద్యానవనం మూడు వాతావరణ-నియంత్రిత బేసిన్‌లను కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద సహజ పూల తోట అయిన దుబాయ్ మిరాకిల్ గార్డెన్‌లో పూల అద్భుత ప్రపంచం ఎదురుచూస్తోంది. బోటింగ్ ప్రియులకు స్వర్గధామం దుబాయ్ యొక్క సరికొత్త మెరీనా. 248 వెట్ బెర్తలు, 40 డ్రై బెర్తలు 13 సూపర్‌యాచ్‌లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఈ విలాసవంతమైన ప్రపంచంలో ఒక సూపర్‌కార్‌ను అద్దెకు తీసుకోవచ్చు. ఫెరారీలు, మసెరటిస్ సహా అగ్రశ్రేణి వాహనాలు అందుబాటులో ఉంటాయి.

కేసీఆర్ గెలుపు కామారెడ్డికి శక్తినిస్తుంది..
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ గెలుపనేది కామారెడ్డి నియోజకవర్గానికి కొత్త శక్తినిస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తద్వారా ఆ ప్రాంతం ఊహించలేనంతగా అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. కామారెడ్డికి చెందిన రెడ్డి ఐక్య వేదిక నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కవితతో భేటీ అయ్యారు. అక్కడి నుంచి కేసీఆర్ పోటీ చేస్తున్న నేపథ్యంలో వారు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... సీఎం గెలవటం వల్ల ప్రత్యేకాభివృద్ధి నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. పరిశ్రమలు, సంస్థలు వస్తాయనీ, ఫలితంగా కామారెడ్డితోపాటు నిజామాబాద్ జిల్లా కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి

గాజా దురాక్రమణ
ప్రణాళికను ఆలస్యం చేస్తున్న నేతాన్యాహు



గాజాపై దురాక్రమణ చెయ్యాలనే ఇజ్రాయిలీ సైనిక ప్రణాళికను తక్షణమే ఆమోదించటానికి ప్రధాని నేతాన్యాహు సిద్ధంగా లేడని న్యూయార్క్ టైమ్స్ రాసింది. తన వార్ క్యాబినెట్ అంతా గాజా దురాక్రమణను ఆమోదించాలని ఆయన పట్టుపడుతున్నాడు.అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమస్ చేసిన మెరుపు దాడి తరువాత హమస్‌ను నిర్మూలిస్తామని ఇజ్రాయిలీ నాయకత్వం ప్రతిన పూనింది. అయితే అది ఎలా, ఎప్పుడు, మొత్తంగానా లేక కొంచం కొంచం గానా అనే విషయాల పట్ల నాయకత్వానికి ఏకాభిప్రాయం లేదని టైమ్స్ వివిధ వనరులను ఉటంకిస్తూ చెప్పింది. హమస్ దాడి తరువాత ఇజ్రాయిల్ 3 లక్షలా 60 వేలమంది రిజర్వ్ సైన్యాన్ని సమీకరించి గాజాపై ఎడ తెగకుండా బాంబుల వర్షం కురిపి స్తోంది. శుక్రవారంనాడే గాజా దురా క్రమణను మొదలెట్టాలనే ఇజ్రాయిల్ రక్షణ దళాల ప్రణాళికను నేతాన్యాహు ఆమోదించలేదని రెండు ప్రధాన వనరుల నుంచి అందిన సమాచారం ఆధారంగా న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ఇజ్రాయిలీ జాతీయ భద్రతకు గత ఐదు దశాబ్దాలలో ఎన్నడూ ఏర్పడని ముప్పు హమస్ దాడితో ఏర్పడింది. ఖతార్ మధ్యవర్తిత్వంతో హమస్ చేతుల్లో బంధీలుగా వున్న కొందరినైనా విడుదల చేయించవచ్చనే ఆశ వల్లనే గాజా దురాక్రమణ ఆలస్యం అవుతున్నదని కొందరు పరిశీల కులు భావిస్తున్నారు. ఇజ్రాయిలీ ప్రభుత్వంలోని కొందరు ప్రముఖులు గాజాపై పూర్తి స్థాయిలో దురాక్రమణ చేయకుండా పరిమితంగా చేసే దాడులతో సరి పెట్టాలని భావిస్తున్నారు. గాజాపై పూర్తి స్థాయి దురాక్రమణ కష్టతరమైన పట్టణ గెరిల్లా తరహా యుద్ధానికి దారి తీయవచ్చని, అటు వంటి యుద్ధంలో లెబనాన్‌లోని హెజ్బొల్లా వంటి ప్రాంతీయ సైనిక శక్తులు పాల్గొనేందుకు దారితీయవచ్చని కొందరు ఆందోళన చెందుతున్నారు.

ఫ్రాన్స్‌లో పతనమౌతున్న డీజిల్ డిమాండ్




ఫ్రాన్స్‌లో డీజిల్ డిమాండ్ సంవత్సరం తరువాత సంవత్సరం పతనమౌతోంది. ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో ఈ పతనం 13 శాతం దాకా వుందని ఇండస్ట్రీ డాటా ఆధారంగా బ్లూంబర్గ్ పేర్కొంది. ఒక దేశంలోని ఆర్థిక కార్యకాలాపాల స్థాయిని ఆ దేశం డీజిల్‌ను వినియోగించే స్థాయిని బట్టి ఉంటుంది. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థలోని రవాణా, పారిశ్రామిక కార్యకలాపాలకు డీజిల్ చోదక శక్తిగా ఉంటుంది. ఫ్రెంచ్ రవాణా రంగంలో డీజిల్ వినియోగం వేగంగా పతనమవటం ఆ దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు, సరుకుల రవాణా మందగిస్తున్నదనటానికి సూచికగా ఉందని వుడ్ మెకంజీ కన్సల్టెన్సీలో రిసెర్చ్ ఎనలిస్టుగా పని చేస్తున్న ఎమ్మా హౌషామ్ బ్లూమ్ బర్గ్‌కి చెప్పింది.

ఫ్రెంచ్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఈ మధ్యకాలంలో బాగా మందగించింది. మూడవ త్రైమాసికంలో ఫ్రాన్స్ వృద్ధి రేటు కేవలం 0.1 శాతమే ఉంది. సెప్టెంబర్ దాకా వున్న మూడు నెలల కాలంలో ఉత్పత్తి పెరుగుదల శాతం అంతకు ముందటి త్రైమాసికంలోని 0.5 శాతంతో పోలిస్తే 0.1 శాతమే ఉంది. ఎస్అండ్‌పి గ్లోబల్ తాజా డాటాను అనుసరించి ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యానికి కొలబద్దగా భావించబడే ఫ్రాన్స్ తయారీ, కొనుగోలు మేనేజర్స్ సూచిక (పిఎంఐ) 2020 మే తరువాత అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. యూరో జోన్‌లో డీజిల్ డిమాండ్ పతనం ఒక్క ఫ్రాన్స్‌లో మాత్రమే లేదు. జర్మనీ, స్పెయిన్, ఇటలీ దేశాలలో కూడా సెప్టెంబర్ నెలలో అంతకు ముందటి సంవత్సరం అదే నెలతో పోల్చినప్పుడు డీజిల్ అమ్మకాలు క్షీణించాయి. ఐరోపాకు చెందిన ఒఇసిడి దేశాలలో డీజిల్ డిమాండ్ అంతకు ముందటి సంవత్సరం జనవరి, సెప్టెంబర్ నెలల మధ్య కాలంతో ఈ సంవత్సరం అదే కాలాన్ని పోల్చినప్పుడు రోజుకు 1,60,000 బ్యారెల్స్ తగ్గింది. ఇది 3శాతం క్షీణతకు సమానం. ఈ ప్రాంతంలో డీజిల్ డిమాండ్‌ను పరిశీలించే తాజా ఆయిల్ మార్కెట్ రిపోర్ట్ ప్రకారం ఈ ప్రాంతంలో 2023, 2024 సంవత్సరాలలో వర్తమానంలోకంటే అదనంగా డీజిల్ వినియోగం రోజుకు 1,50,000 బ్యారెల్స్ క్షీణిస్తుంది.

నన్ను అంతమొందించేందుకు కుట్ర


- ఏపీ ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ



అమరావతి : జైలులో తనను అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందంటూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏపీ ఏసీబీ కోర్టు జడ్జికి లేఖ రాశారు. తన భద్రత, ఆరోగ్య సమస్యలపై అనుమానం వ్యక్తం చేస్తూ చంద్రబాబు బుధవారం రాసిన మూడు పేజీల లేఖను జైలు అధికారులు శుక్రవారం ఏసీబీ కోర్టు జడ్జికి పంపారు. తనను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్ర పన్నుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్రపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి కూడా లేఖ వచ్చిందని, దానిపై ఇప్పటి వరకు పోలీసు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టలేదని వివరించారు. తనను చంపేందుకు రూ.కోట్లు చేతులు మారినట్లు తెలిసిందని పేర్కొన్నారు. జైలుకు వచ్చినప్పుడు తనను అనధికారికంగా వీడియోలు, ఫొటోలు తీశారని, ఆ ఫుటేజీని పోలీసులే లీక్ చేశారని లేఖలో వివరించారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ తరహా వీడియో ఫుటేజీని రిలీజ్ చేశారని పేర్కొన్నారు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయన్నారు. జైలులో పెన్ కెమెరాతో డ్రగ్స్ కేసు నిందితుడు తిరుగుతున్నాడని తెలిపారు. ఆ ఖైదీ జైలు లోపల ఫొటోలు తీస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నెల 6న జైలు ప్రధాన ద్వారం మీదుగా డ్రోన్ ఎగురవేసి తన కదలికలు తెలుసుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ములాఖత్‌లో తనను కలిసిన వారి చిత్రాల కోసం కూడా డ్రోన్‌ను వినియోగిస్తున్నారన్నారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. జైలుపై డ్రోన్ ఎగురవేసింది వైసిపి వారేనని అనుమానమని లేఖలో పేర్కొన్నారు. డ్రోన్ ఘటన ప్రధాన సూత్రధారి ఎవరో గుర్తించలేదని, జైలు అధికారుల నిస్సహాయతకు ఇది నిదర్శనమని అన్నారు. కొందరు గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరితే గార్డెనింగ్ విధుల్లోని ఖైదీలు వాటిని పట్టుకున్నారన్నారు. రాజమండ్రి జైలులో మొత్తం 2,200 మంది ఖైదీలు వుంటే, అందులో 750 మంది డ్రగ్స్ కేసు నిందితులని వివరించారు. కొంతమంది ఖైదీల వల్ల తన భద్రతకు తీవ్ర ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జడ్ ప్లస్ కేటగిరి రక్షణలో ఉన్న తన భద్రతకు ఇది తీవ్రమైన ముప్పు అని లేఖలో పేర్కొన్నారు. తనకు అనారోగ్య సమస్యలు వున్నాయని మెరుగైన వైద్యసేవలు అవసరమని తెలిపారు.

ఏపీ ప్రాజెక్టులపై కేఆర్ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు

- పునర్వ్యవజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్నది విమర్శ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీకి) తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. పునర్విభజన చట్టం-2014ను ఉల్లంఘిస్తున్నదని అందులో పేర్కొంది. ఈమేరకు తెలంగాణ సాగునీరు,ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ ఇటీవల కేఆర్ఎంబీ ఛైర్మెన్‌కు లేఖ రాశారు. అనంతపురం జిల్లా రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 4100 ఎకరాల ఆయకట్టును స్థిరికరించేందుకు అక్రమంగా చర్యలు తీసుకుంటున్నదని లేఖలో విమర్శించింది. గుమ్మగాట, రాయదుర్గం, డి.హిరేహల్, కనెకల్ మండలాల పరిధిలోని 58 మధ్యతరహా ట్యాంకులను నింపేందుకు టెండర్లు పిలిచారని గుర్తు చేసింది. మొత్తం భైరవ-నతిప్ప ప్రాజెక్టు పరిధిలో సర్వే లెవెలింగ్ పనులు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలియజేసింది. సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ నుంచిగానీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదని లేఖలో పేర్కొన్నారు. అపెక్స్ కౌన్సిల్ అనుమతి సైతం లేదని విమర్శించారు. వెంటనే ఏపీ అక్రమ ప్రాజెక్టులను ఆపాలని విజ్ఞప్తి చేశారు.

ఏపీ లో ఓటర్లు 4,02,21,450

- ముసాయిదా జాబితా విడుదల
- మహిళా ఓటర్లు 2,03,85,851 మంది
- పురుష ఓటర్లు 1,98,31,791 మంది
- థర్డ్ జెండర్ ఓటర్లు 3,808 మంది

అమరావతి : రాష్ట్రంలో ప్రస్తుతం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ తెలిపారు.

ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం ఆయన విడుదల చేశారు. దీని ప్రకారం పురుషులు 1,97,66,013 మంది, మహిళలు 2,03,83,471 మంది, థర్డ్‌జెండర్ 3,808 మంది ఓటర్లుగా నమోదయ్యారు. సర్వీస్ ఓటర్లు పురుషులు 65,778 మంది, మహిళా ఓటర్లు 2,380 మంది ఉన్నారు. ఈ జాబితాపై డిసెంబరు తొమ్మిదో తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

నీట్ వ్యతిరేక బిల్లుకు ఆమోదం తెలపండి

- రాష్ట్రపతి ముర్ముకు స్టాలిన్ విజ్ఞప్తి

చెన్నై : నీట్ వ్యతిరేక బిల్లుకు ఆమోదం తెలపాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. తమిళనాడు పర్యటనను ముగించుకుని ఢిల్లీ వెళుతున్న రాష్ట్రపతికి విమానాశ్రయంలో ఈ మేరకు ఆయన ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నీట్‌లో అర్హత సాధించాలనే తొలగించాలని కూడా ముఖ్యమంత్రి ఆ వినతిపత్రంలో కోరారు. రాష్ట్రపతికి వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ మంత్రి కె. పొన్ముడి, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. తమిళనాడు అడ్మిషన్ టూ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ కోర్సెస్ బిల్లు 2021 రాష్ట్రపతి ఆమోదం కోసం సంవత్సరానికి పైగా పెండింగ్‌లో ఉందని స్టాలిన్ గుర్తు చేశారు. 'నీట్ ఆధారంగా వైద్య కోర్సుల ప్రవేశం పేద, వెనుకబడిన విద్యార్థులకు వ్యతిరేకంగా ఉందనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుని ఫేస్ 2 ద్వారా ప్రవేశ ప్రక్రియను తమిళనాడు ఎంచుకుంది.

యూనియన్ ఏర్పాటు చేస్తారా?

- 127 మంది కార్మికుల తొలగింపు
- జపనీస్ ఆటోమొబైల్ కంపెనీ యూనిప్రెస్ నిర్వాకం : సీఐటీయూ ఆగ్రహం



చెన్నై : జపనీస్ ఆటోమొబైల్ విడిభాగాల ఉత్పత్తి సంస్థ యూనిప్రెస్ కార్పొరేషన్ 127 మంది శాశ్వత ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. దీంతో తమిళనాడులోని కాంచీపురం జిల్లా ఒరగడమ్‌లోని సిప్‌కాట్‌లో ఉన్న ఫ్యాక్టరీలోకి ఆగస్టు 24 నుంచి 60 రోజులకు పైగా కార్మికులకు ప్రవేశం లభించలేదు. సీఐటీయూకు అనుబంధంగా ఉన్న యూనిప్రెస్ ఇండియా తొళిలలార్ సంఘం ఫ్యాక్టరీ వెలుపల యూనియన్ జెండాను ఎగురవేసి ఆగస్టు 23న నేమ్ బోర్డును ఏర్పాటు చేసింది. అయితే, కార్మికులను లెక్కచేయకుండా సిప్‌కాట్, యూనిప్రెస్ యాజమాన్యం నేమ్‌ప్లేట్, జెండాను తొలగించింది.

ఇది జరిగిన 30 గంటల్లోనే కార్మికులు జెండాను ఎగురవేశారు. ర్యాలీకి పిలుపునిచ్చారు. చేనేత కార్మికులు, ఆటో రిక్షా సంఘాలు కూడా ఇందులో పాల్గొన్నాయి. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎ సౌందరరాజన్ జెండాను ఎగురవేశారు. అప్పటి నుంచి యూనియన్ ఏర్పాటు హక్కును పాటించినందుకు శిక్షగా యూనిప్రెస్ కంపెనీ సదరు ఉద్యోగులకు పనిని నిరాకరించింది. యూనిప్రెస్ యాజమాన్యం నిర్ణయంపై సీఐటీయూ స్పందించింది.

యూనిప్రెస్ యాజమాన్యం తీరుపై తమిళనాడు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. " కార్మిక శాఖలో చర్చలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా ఉండగా, నైపుణ్యం లేని కార్మికులను పనిలో పెట్టుకుని యూనిప్రెస్ అక్రమ ఉత్పత్తికి పాల్పడుతున్నది" అని సీఐటీయూ ఆరోపించింది. యూనిప్రెస్ కార్మికులను పనికి రాకుండా ఆపకూడదని రాష్ట్ర కార్మిక శాఖ పేర్కొన్నది. వారు పని చేయడానికి, సాధారణ రాజీ చర్చలలో పాల్గొనడానికి అనుమతించాలని ప్రకటించింది. అయితే సెప్టెంబర్ 27న లేబర్ కమిషనర్ పిలిచిన చర్చల్లో యూనిప్రెస్ పాల్గొనకపోవటం గమనార్హం. యాజమాన్యంతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామనీ, అయితే యూనియన్‌ను తుడిచిపెట్టేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను అంగీకరించలేమని సీఐటీయూ స్పష్టం చేసింది.

ఏడుస్థానాల్లో న్యూడెమోక్రసీ అభ్యర్థుల పోటీ

- మిగతా స్థానాల్లో ప్రజాస్వామ్యవాదులు, కమ్యూనిస్టు విప్లవకారులకు మద్దతు : న్యూడెమోక్రసీ పార్టీల నేతలు సాధినేని వెంకటేశ్వరరావు, ఎ.మధు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారనీ, మిగతా స్థానాల్లో ప్రజాస్వామ్యవాదులకు, కమ్యూనిస్టు విప్లవకారులకు మద్దతు తెలుపుతామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు పార్టీలు సంయుక్తంగా ప్రకటించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీల రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడారు. ఇల్లందు(ఎస్టీ)- మోకాళ్ల కృష్ణ, పినపాక(ఎస్టీ)-ఈసం కృష్ణ, మహబూబాబాద్(ఎస్టీ) బట్టు భిన్నమ్మ, ములుగు(ఎస్టీ)-సమ్మక్క, నర్సంపేట-మొగిలి ప్రతాప్‌రెడ్డి, మంచిర్యాల -అందె మంగ, నిజామాబాద్ అర్బన్-మసాల్కర్ శివకుమార్ తమ అభ్యర్థులుగా పోటీచేస్తారని తెలిపారు. వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ వనరులను, సహజ సంపదలను కాపాడుకునేందుకు, దున్నేవాడికే భూమి దక్కాలని పోరాటం చేయడం తప్ప మరో మార్గం లేదని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ హిందూత్వ సర్కారు మత విద్వేషాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే గొంతుల్ని నొక్కేస్తున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తున్నదన్నారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టి సహజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో బీజేపీ ఉందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేననీ, బిల్లులు, చట్టాల రూపకల్పన, కీలక సమయాల్లో ఆ రెండు పార్టీలూ పరస్పరం మద్దతు తెలుపుకున్నాయని పలు ఉదంతాలను వివరించారు. ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఒప్పో నుంచి ఏ79 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

ఒప్పో ఇండియా తన సరికొత్త ఏ79 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల. ప్రీమియం 5జి పరికరాన్ని కోరుకునే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని దీన్ని తయారు చేయగా, సొగసైన డిజైన్, మృదువైన పనితీరు, మిశ్రమ వినియోగంలో ఒక రోజు పాటు ఉండే ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ మధ్య సంపూర్ణ సమతుల్యతను కలిగి ఉంటుంది. పరికరం ధర రూ.19,999 కాగా, అక్టోబరు 28, 2023 నుంచి ఒప్పో స్టోర్, అమెజాన్, ఫ్లిక్కార్ట్, ఇతర రిటైల్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంటుంది. ఇది సొగసైన, మన్నికైన మరియు ఎంటర్టైయిన్మెంట్ కోసం తయారు చేసింది. ఒప్పో ఏ79 5జీ గ్లోయింగ్ గ్రీన్, మిస్టరీ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. కేవలం 193గ్రాముల బరువు, కేవలం 7.99మి.మీ. సన్నగా ఉంటుంది.

తెలంగాణలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నవతెలంగాణ - హైదరాబాద్

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ "బ్యాంక్" తెలంగాణా రాష్ట్రంలోని 4 బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ల సంఖ్యను సికింద్రాబాద్‌లో సింధి కాలనీ ప్రారంభించారు. ఉత్కర్ష్ బ్యాంక్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాలలో 873 యూనియన్ బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను కలిగి ఉందని బ్యాంక్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ని ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మొదటి ఛైర్మన్ అయిన డాక్టర్ వి.ఎస్. సంపత్- ఐఏఎస్, మాజీ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "సికింద్రాబాద్‌లో బ్యాంక్ 873వ బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ను ప్రారంభించడం నాకు ఎనలేని ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఉత్తర లోతట్టు ప్రాంతాలలో బ్యాంక్ లోతుగా వేళ్లూనుకున్నప్పటికీ, బ్యాంక్ తన పాదముద్రను విస్తరింపజేయడం హర్షణీయమన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫెస్టివ్ ట్రీట్స్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రయివేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాజాగా అదిరిపోయే శుభవార్త అందించింది. అదిరే ఆఫర్లు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫెస్టివ్ ట్రీట్స్ 3.0ను ఆవిష్కరించింది. ఇందులో భాగంగా 10 వేలకు పైగా ఆఫర్లు సొంతం చేసుకోవచ్చు. కార్డులు, రుణాలు, ఈజీ ఈఎంఐ వంటి రూపంలో కస్టమర్లకు ఆఫర్లు పొందొచ్చు. ఐఫోన్ 13పై రూ.6 వేల డిస్కౌంట్ ఉంది. ఇంకా వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ వంటి పలు రకాల ఎలక్ట్రానిక్స్ అండ్ కన్స్యూమర్ గూడ్స్‌పై 22.5 శాతం క్యాష్‌బ్యాక్, నో కాస్ట్ ఈఎంఐ బెనిఫిట్ ఉంది. అలాగే రుణం పొందాలని భావించే వారికి ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి. కారు లోన్ తీసుకుంటే కేవలం 7.5 శాతం వడ్డీ రేటు పడుతుంది. జీరో ఫోర్‌క్లోజర్ బెనిఫిట్ ఉంది. ఇంకా టూవీలర్‌లోన్ తీసుకుంటే ప్రాసెసింగ్ ఫీజు మాఫీ. వడ్డీ రేటు 4 శాతం తగ్గుతుంది.

అడాప్టివ్ రేడియోథెరపీతో 88 ఏళ్ల వ్యక్తిని రక్షించిన ఏఓఐ

నవతెలంగాణ - హైదరాబాద్

హైదరాబాద్‌లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, హైరిస్క్ ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 88 ఏళ్ల పురుషుడి కి అధునాతన ఎక్స్‌టర్నల్ రేడియోథెరపీని విజయవంతంగా అందించి కాపాడింది. హైపోఫ్రాక్షనేటెడ్ అడాప్టివ్ రేడియోథెరపీ గా సంబోధించే రేడియోథెరపీ టెక్నిక్ యొక్క ఈ అత్యంత అధునాతన రూపాన్ని రేడియేషన్ ఆంకాలజిస్ట్ మరియు బ్రాచిథెరపీ స్పెషలిస్ట్ అయిన డాక్టర్ హర్జోత్ కౌర్ బజ్వా నాయకత్వంలోని బృందం విజయవంతంగా నిర్వహించింది. ఫాలో అప్‌లో రోగి క్యాన్సర్ ని జయించాడని ప్రకటించడం జరిగింది మరియు అతను తన జీవన నాణ్యతను కాపాడుకుంటూ అద్భుతమైన ఆరోగ్యంతో ఉన్నాడు.